వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 23, ఆగష్టు 2022 16 పేజీలు


16వ పేజీలో...

## గిరి దర్బార్‌లో వినతుల వెల్లువ


2వ పేజీలో...

### కేసీఆర్ మూడో కూటమి..
# లిక్కర్ ఫ్రంట్

- లిక్కర్ దందాలో ఏకీకృతం చేస్తున్న కేసీఆర్
- పంజాబ్,బెంగాల్, ఢిల్లీ వెళ్లింది లిక్కర్ చీకటి ఒప్పందాల కోసమే
- లిక్కర్ మాఫీయా వ్యక్తి ఫ్లైట్‌లో కేసీఆర్ డిల్లీ వచ్చారా? లేదా?
- దమ్ముంటే కేసీఆర్ సమాధానం చెప్పాలి
- సీబీఐ విచారణలో అన్ని విషయాలు బయటకొస్తాయి
- అమిత్‌షా మా గురువులాంటివాడు చెప్పులందిస్తే తప్పేముంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్

### వీఆర్‌ఏల..
# వెట్టిచాకిరీ!

- సీఎం హామీ ఇచ్చినా పరిష్కారం కాని సమస్యలు
- పేస్కేల్‌కు నోచుకోని వీఆర్‌ఏలు
- 29 రోజులుగా కొనసాగుతున్న దీక్షలు

భూపాలపల్లి, ప్రభాతవార్త

రెవెన్యూ శాఖతో పాటు ఇతర శాఖలకు చెందిన ప్రతి పనికీ గుర్తుకు వచ్చేది గ్రామ స్థాయిలో వీఆర్‌ఏలే. వారు లేకుండా గ్రామ స్థాయిలో ఎవరు ఎక్కడుంటారో... ఇతరత్రా వివరాలు వారికే ఎక్కువగా తెలుస్తాయి. అంతే కాకుండా మండల, రెవెన్యూ, కలెక్టర్ కార్యాలయంలో నిరంతరం ఎక్కువగా పని చేసే వారు వీఆర్‌ఏలే ఉంటారు. అటువంటి వీఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం కేసీఆర్ వారి విషయంలో తగు చర్యలు చేపట్టక పోవటంతో వారి కుటుంబాలు దుర్భర జీవితాలు గడుపుతున్నాయి.






2 లో..

**వీఆర్‌ఏల డిమాండ్లు**

1, సీఎం అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం పే స్కేల్‌ను వెంటనే విడుదల చేయాలి
2, 55 సంవత్సరాలు పైబడిన విఆర్‌ఏ వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి
3, అర్హత కలిగిన విఆర్‌ఏలకు ప్రమోషన్‌లు ఇవ్వాలి
4, విఆర్‌ఏలందరికి స్వంత గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించాలి
5, కరోనాతో మరణించిన విఆర్‌ఏలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.

### సరిహద్దు అడవుల్లోనే..
# పులి సంచారం..!



- భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు
- మొన్నటి వరకు మల్హర్, మహముత్తారం మండలాల్లో
- ప్రస్తుతం పూర్తి అటవీ మండలమైన పలిమెలలో
- అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు
- పూలిజాడ కోసం అన్వేషణ
- ఇప్పటికే దుక్కిటెద్దును బలిగొన్న పులి

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, కాటారం, పలిమెల మండలాల్లో పులి సంచరించడంతో ఈప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత కొన్ని నెలల క్రితం కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామ సమీప అడవుల్లో పులి కదలికలపై

వజ్రోత్సవాల ముగింపు వేడుకల వేడుకలకు బస్సులలో తరలివెళ్తున్న అధికారులు


వివరాలు లోపలి పేజీల్లో

## ముగిసిన స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు

- వేడుకల బస్సులను జెండా ఊపి ప్రారంభించిన అధికారులు

# వీఆర్ఏల వెట్టిచాకిరీ

(మొదటి పేజీ తరువాయి..)

ఆనాటి అసెంబ్లీ వేదికగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని సుమారు 20 వేల మంది వీఆర్ఏలు 95 శాతంకు పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారు అధికంగా ఉన్నందున వారికి తగిన వేతనం ఇచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు 18 మాసాలు గడచినా వారి వేతనాల పెరుగుదల కోసం పేస్కేల్ ఇప్పటి వరకు అమలు జరగలేదు. దీంతో ఓపిక పట్టిన విఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గవర్నర్, మంత్రులు,ఇతర ప్రజాప్రతినిధులను కలిసి తమ మొర ఆలకించినా పట్టించుకున్న నాదుడు కరువయ్యారు. దీంతో కదుపుమండిన విఆర్ఏలు ఆందోళన బాట పట్టారు. గత 29 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విఆర్ఏలు ఆయా మండల తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరవధిక నిరాహారదీక్షలు చేపట్టారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆందోళన విషయంలో స్పందించక పోవటం గమనార్హం. ఈనెల 25,26 తేదీల్లో కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కేంద్రాల్లో శాంతియుత ఆందోళన చేపట్టేందుకు సిద్ధం అవుతున్నారు.

**-అనాధగా మారిన రెవెన్యూ వ్యవస్థ.....**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందనేందుకు ప్రధాన కారణాలుఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధిత మంత్రి లేకపోగా ప్రధాన భూపరిపాలనా కమిషనర్‌ను నియమించలేదు. రెవెన్యూ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీ లేదు. అన్నింటికీ సీఎస్ మాత్రమే ఉన్నారు. కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్, జిల్లాలను పెంచిన టిఆర్ఎస్ ప్రభుత్వం తగిన సిబ్బందిని మాత్రం అందుకు అనుగుణంగా నియమించకుండా ఉన్న సిబ్బందితోనే అదనపు పని కల్పిస్తూ పనిభారం పెంచటం జరుగుతున్నది. ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నది. విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసి వారు చేసిన పనులను సైతం విఆర్ఏలతో చేయిస్తూ తీవ్ర పని ఒత్తిడి పెంచి ప్రభుత్వం కట్టు బానిసలుగా చాకిరీ చేయిస్తున్నది. అధికారుల వేదింపులు, పని ఒత్తిడి తట్టుకోలేక కొందరు, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, వచ్చే చాలీ చాలనీ జీతం, అప్పులు తీర్చలేక, ఇసుక మాఫియా దాడిలో ఇంకొందరు అలా అనేక మంది ఆర్థిక, ఇతర కారణాలతో మానసికంగా కృంగిపోతూ చనిపోవటంజరుగుతున్నది. సంబందిత మంత్రి, అధికారి లేనందున రెవిన్యూ వ్యవస్థ అనాధగా మారిందనటంలో అర్థం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 22 వేల మంది విఆర్ఏలు పని చేస్తుండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 393 మంది పని చేస్తున్నారు. అందులో మల్హర్ 26, భూపాలపల్లి 35, రేగొండ 61, టేకుమట్ల 39, గణపురం 23, మహాముత్తారం32, కాటారం49, మహాదేవ్‌పూర్40, చిట్యాల37, మొగుళ్లపల్లి40, పలిమెల11 మంది ఉన్నారు.

**-అసెంబ్లీలో సీఎం ప్రకటన......**

2020 సెప్టెంబర్ 9న శాసనసభ సమావేశాల్లో నూతన రెవిన్యూ చట్టం ప్రతిపాదిస్తున్న సందర్భంగా సీఎం కేసిఆర్ విఆర్ఓల వ్యవస్థ రద్దు చేసి విఆర్ఏలను కొనసాగిస్తామని, తరతరాలుగా అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని, వారంతా ఆర్థికంగా వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారని ప్రకటించారు. విఆర్ఏలంతా గౌరవంగా బతికేందుకు పే స్కెల్ ఇస్తాం, వారి తల్లిదండ్రుల స్థానంలో కోరుకుంటే వారసులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తాం అని ప్రకటించి 18 మాసాలు గడిచినా విఆర్ఏల జీవిత చక్రం మాత్రం మారలేదు. గతంలో ఉద్యోగులకు మాత్రమే పిఆర్‌సీ ఇచ్చిన ప్రభుత్వం మొదటిసారి హోం గార్డు, స్కీం వర్కర్లకు, విఆర్ఏలకు పిఆర్‌సి ప్రకటించింది. ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిటి రికమండేషన్ చేసిన వేతనం పెంచకుండా ప్రస్తుతం ఇస్తున్న రూ. 10,500 జీతంపై 30 శాతం పెంచుతూ ఆర్థిక శాఖ ఆదేశాలు ఇచ్చింది. పెంచిన పిఆర్‌సి జీవోలు అన్ని రంగాలకు విడుదల చేసి విఆర్ఏలకు మాత్రమే వర్తింపచేయకపోవటం వారి జీవితాల్లో చీకటి రోజులుగా మారాయి. ఇదిలా ఉండగా విఆర్ఏలలో కొందరిని వ్యవసాయశాఖ, నీటిపారుదలశాఖ, రెవిన్యూశాఖలలో కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఏ శాఖకు పంపినా ఉద్యోగ భద్రత ఉండాలని, పేస్కేల్‌ను ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈనెల 7న రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముందు, 10న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేపట్టారు. ఈనెల 22న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టాలని తెలంగాణ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు ఇచ్చింది.

**-పని తగ్గ వేతనం రావటం లేదు....పకిడే రాజయ్య, తెలంగాణ గ్రామ రెవిన్యూ సహాయకుల జేఏసి జిల్లా అధ్యక్షుడు.**



రోజంతా ఆఫీస్‌లలో పని చేస్తున్న మమ్ముల్ని గుర్తించటం లేదు. కనీసం పనికి తగిన వేతనం చెల్లించటం లేదు. వెట్టి చాకిరి చేయిస్తున్నారు. ఇచ్చే కొద్ది పాటి జీతంతో కుటుంబం గడవటం కష్టంగా మారింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పేస్కేల్ అమలు చేయాల్సి ఉంది. ఇప్పటికైన సీఎం కేసిఆర్ గుర్తించి విఆర్ఏలకు పేస్కేల్ అమలు చేసి తక్షణమే అమలు చేయాలి.తాము 29 రోజులుగా ఆందోళన చేపట్టిన ప్రభుత్వం ఏమాత్రం స్పందించటం లేదు. ఈ నెల25, 26 తేదీల్లో తమ కుటుంబాలతో నిరసన చేపడతాం. అప్పటికి స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతాం.

# కేసీఆర్ మూడో కూటమి "లిక్కర్ ఫ్రంట్"

(మొదటి పేజీ తరువాయి..)

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అన్నిపార్టీలను ఏకం చేస్తానని ప్రగల్భాలుపలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవానికి లిక్కర్‌ఫ్రంట్ పెట్టేందుకే ఢిల్లీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నేతలతో చీకటి ఒప్పందం చేసుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండిసంజయ్ ఆరోపించారు. ప్రజాసంగ్రామ పాదయాత్రలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ చౌరస్తా వద్దకు సోమవారం చేరుకుంది. విశ్వహిందూపరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. లిక్కర్ మాఫీయాతో కేసీఆర్‌కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని ఆరోపించారు. పంజాబ్‌లోని డ్రగ్స్‌ను తెలంగాణకు విస్తరింపచేయడానికి, తెలంగాణలోని లిక్కర్ సామ్రాజ్యాన్ని పంజాబ్, ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలకు విస్తరింపచేసుకునేందుకే పరస్పర చీకటి ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. రామచంద్రపిళ్లై, శరత్, సృజన్‌రెడ్డి, అభిషేక్‌లు కేసీఆర్ కుటుంబ బినామీలని ఆరోపించారు. లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణజరుపుతోందని, త్వరలోనే కుటుంబ బండారం బయటపడుతుందని స్పష్టంచేశారు. తన కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తే ట్విట్టర్ టిల్లు ఎక్కడికి పోయిందు..? ఢిల్లీ లిక్కర్ దందాలో కాంగ్రెస్‌పార్టీ నేతలకు కూడా హస్తం ఉందని, టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు కలిసే లిక్కర్ దందా చేస్తున్నాయని, శరత్ ఎవరి బంధువు..? టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు వాటా ఉందని, ఇద్దరూ పంచుకుంటున్నారని, కేసీఆర్ కుటుంబ సభ్యులకు ప్రమేయం ఉందా లేదా సీఎం సమాధానం చెప్పాలన్నారు. అమిత్‌షాకు చెప్పులందించడంపై టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారంపై ధ్వజమెత్తారు. తనపై చిల్లరగాళ్లు చేసే ఆరోపణలు పట్టించుకోను అన్నారు. అమిత్‌షా పెద్దాయన, గురువు, తండ్రిలాంటి వాడని, చెప్పులందిస్తే తప్పేముంది..? గురుద్వారాలో చెప్పులు శుభ్రం చేస్తాం. ఇందాక పాదయాత్రలో ఓ పెద్దావిడ పోలియోతో ఇబ్బందిపడుతుంటే చెప్పులు తొడిగా తప్పేముంది అన్నారు. అయినా అమిత్‌షా, మోదీలను కలిసేందుకు, వారిని టచ్ చేసేందుకు ఎంతోమంది ఎదురుచూస్తుంటారని, ఎందుకంటే వారిని స్పృశిస్తే దేశభక్తి ఎక్కువతదన్నారు. ఎంతో ధైర్యం కలుగుతుందన్నారు. కలెక్టర్లు కేసీఆర్ కాళ్లు మొక్కారు, దన్ని ఏమనాలి, కేసీఆర్‌ను ముట్టుకోవడానికే భయపడతారు. అదే కేసీఆర్‌ను తాకితే ఏమొస్తది.. మందు, సిగరేట్ వాసన్న తప్ప అని ఎద్దేవా చేశారు. లిక్కర్ దందాపై సీబీఐ విచారణ చేస్తుందని, ఈస్కాంలో కేసీఆర్ కుటుంబం దోషులుగా తేలుతారని, అమిత్‌షా-జూనియర్ ఎన్‌టీఆర్ కేవలం త్రిపుల్‌ఆర్ సినిమా పై మాత్రమే కలిశారని, జూనియర్ ఎన్‌టీఆర్ నటనకు ముగ్దడై మాత్రమే కలిశారని, కేసీఆర్‌ది ఒఠా మేకపోతు గాంభీర్యం అన్నారు. మునుగోడు భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మునుగోడు ప్రజలు బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనే విషయం అర్థమైందని, కేసీఆర్ సభ ఫెయిల్ అయ్యిందన్నారు.



# పులి దాడిలో దుక్కిటెద్దు మృతి

**పలిమెల, ఆగష్టు 22, ప్రభాతవార్త**

పలిమెల మండలంలోని ముకునూర్ గ్రామంలో ఆదివారం రాత్రి సమయంలో కామన్‌పల్లిలో పులి సంచరించిందని స్థానిక ప్రజలు తెలిపారు. కాగా రాత్రి సమయంలో ముకునూరు గ్రామ శివారు పొలాల్లో తిరుగుతున్నా దుక్కిటెద్దుపై పులి దాడి చేసిందని ముకునూర్ గ్రామస్థులు తెలిపారు. అటవీ శాఖ అధికారులు సమీప గ్రామాల ప్రజలు ఎవరూ కూడా అడవిలోకి వెళ్లరాదని, అందరూ అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా పులిపై దాడికి ఎవరైనా యత్నించినా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీశాఖ రేంజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# సరిహద్దు అడవుల్లోనే పులి సంచారం..!

(మొదటి పేజీ తరువాయి..)

అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై ప్రజలకు, పశు కాపరులకు ఇతరులకు సూచనలు జారీ చేసి పులి భారి నుండి కాపాడారు. అయినప్పటికినీ రెండు లేగ దూడెలను బలిగొంది. దీంతో అటవీ, పోలీసు అధికారులు రంగ ప్రవేశం చేసి ప్రజలను అడవికి వెళ్లవద్దని సూచిస్తూ అడవిలో ట్రాఫ్ కెమెరాలను ఏర్పాటు చేసి పులి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రాణహని లేకుండా చూశారు. ఇది ఇలా ఉండగా మరికొన్ని రోజులకు మల్హర్‌రావు మండలంలో, మహముత్తారం మండలం, మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సమీప గ్రామాల్లో మరియు ప్రాజెక్టుల వద్ద పులి అగుపించినట్లు పలువురు తెలిపారు. మహరాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో ఎగువన అత్యధికంగా కురిసిన వర్షాల నేపథ్యంలో ఆప్రాంతాల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన ఇవతలి వైపునకు పులులు వచ్చి ఉంటాయని అటవీ అధికారులు అంచనా వేసుకున్నారు. మహాముత్తారం మండలంలో ఓగేదేద్దెపై దాడి చేయడంతో పాటు భూపాలపల్లి సమీప అడవుల్లో ఓ ఆర్టీసీ డ్రైవర్ పులిని చూసినట్లు ప్రత్యక్షంగా చెప్పడంతో అటవీ అధికారులు ఆయా మండలాల్లో పులి పాద ముద్రలను, ఆనవాళ్లను



గుర్తించారు. కాగా ఈప్రాంతంలో ఎప్పటికప్పుడూ పశువుల కాపారులు, ఇతరులు తిరుగుతూ ఉంటారు. పులి సంచారంతో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు బయటకు వెళ్లాలంటే జనుకుంటున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాలు పూర్తిగా మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాలు కాగా ఈప్రాంతంలో పులి సంచారం ఎక్కువగానే అనే భయంలో ప్రజలు కాలంవెల్లదీస్తున్నారు. ఆదివారం పలిమెల మండలంలోని ముకునూర్ సమీప అడవుల్లో పెద్దపులి సంచారాన్ని చూసినట్లు స్థానిక ప్రజలు తెలుపడం విశేషం. కాగా మహాముత్తారం మండలం కనుకునూరు పలిమెల మండలం ముకునూరు గ్రామాల మధ్యలో, కామన్‌పల్లి అటవీ గ్రామంలో పెద్దపులి సంచరించిందని స్థానికులు తెలుపుతున్నారు. పూనెం రాంబాబుకు చెందిన దుక్కిటెద్దుపై దారుణంగా పులి దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై క్షేత్ర స్థాయిలో ఆయా గ్రామాల ప్రజలు ఆవులను, మేకలను, గొర్లతో పాటు ఇతర పశువులను మేపడానికి అటవీ ప్రాంతాల్లోకి వెళ్లరాదని అదేవిధంగా ప్రజలు కూడా ఏఅవసరాలకు కూడా అడవికి వెళ్లరాదని అటవీ అధికారులు హెచ్చరించారు. పులి వెళ్లి పోయిందని సమాచారం ఇచ్చే ప్రజలు గ్రామంలోనే ఉండాలని సూచించారు. దీంతో అటవీ గ్రామాల ప్రజలు, ఆదివాసీలు, గిరిజన ప్రజలు అడవిలోకి వెళ్లకుండా బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ప్రజలు బయటకు వెళ్లరాదని అటవీ అధికారులు సూచించారు. పులి ప్రాణానికి ఎవరైనా హానీ తలపించే విధంగా ప్రయత్నిస్తే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలుపుతున్నారు. ఏదిఏమైనా గత సంవత్సరంన్నర కాలం నుండి ఈప్రాంతంలో పులి సంచారంపై ఈప్రాంత ప్రజలు ఎప్పుడూ ఏం జరుగుతుందోనని, పులి బాధ నుండి ఈప్రాంత ప్రజలు ఎప్పుడు ఊపిరి పీల్చుకుంటామని ఎదరుచూస్తున్నారు.

# వరకట్నం వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

## కాజీపేట ఇన్స్పెక్టర్ జి.మహేందర్ రెడ్డి



**వరంగల్ క్రైమ్, ఆగష్టు 22, ప్రభాతవార్త**

అధిక వరకట్నం కావాలని తన కూతురు ప్రవళిక ఆత్మహత్యకు కారణమైన అల్లుడు భానోతు శేఖర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు కాజీపేట ఇన్స్పెక్టర్ జి మహేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా కడెం మండల రంగాపూర్ గ్రామంకు చెందిన భూక్య ప్రకాష్ తన అల్లుడిపై ఫిర్యాదు చేశాడు. వరంగల్ జిల్లా నిట్ కాలేజీలో పీజీ చేస్తున్న కరీంనగర్ జిల్లాకు చెందిన భానోతు శేఖర్‌కు తన కూతురు ప్రవలికను సాంప్రదాయ ప్రకారం అతనికి రూ. 20లక్షల కట్నం ఒక మోటార్ సైకిల్ ఇచ్చి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో వివాహం చేశారు. అప్పటి నుంచి కాజీఏపట ఏరియాలో ప్రశాంత్ నగర్‌లో కిరాయి తీసుకుని జీవనం సాగిస్తున్నారు. తన అల్లుడు అతని తల్లిదండ్రులు చెప్పుడు మాటలు విని అదనపు కట్నం ఇవ్వమని అమ్మాయిని శారీరకంగా మానసికంగా హింసించగా ఇట్టి విషయంలో పంచాయితీలు నిర్వహించి అదనపు కట్నం ఇవ్వడానికి ఒప్పుకొని తన కూతురినీ కాపురానికి పంపడం జరిగింది. మరల అదనపు కట్నం కోసం సోమవారం రాత్రి శేఖర్ ప్రవళికను మానసికంగా శారీరకంగా హింసిం చొట్టి చావుపో అని ఇంటినుంచి గెంటేసి తలుపు వేసి బయటికి వెల్లగొట్టాడు. మనస్తాపానికి గురైన ప్రవళిక జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని చనిపోయిందని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదుచేయడం జరిగిందని తెలిపారు.

# ద్విచక్రవాహనాల దొంగల అరెస్టు

## హన్మకొండ ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్

**వరంగల్ క్రైమ్, ఆగష్టు 22, ప్రభాతవార్త**



హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనాలనుచోరీకి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు హన్మకొండ ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌జీ తెలిపారు. సోమవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలో తరచుగా ద్విచక్రవాహనాల దొంగతనాలు జరుగుతున్నాయనే పిర్యాదు మేరకు ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. పెట్రోలింగ్ చేస్తుండగా కౌటం రాకేష్, ఎండీ సైఫొద్దీన్, నీలాల రమేష్ బాబు ముగ్గురు వ్యక్తులు నెంబర్ ప్లేట్‌లేని వాహనంపై అనుమానస్పదంగా క నిపించగా వారినా అదుపులోకి తీసుకుని విచారించగా నాలుగు నెలల క్రితం ఉప్పల్ బస్టాండ్ కమలాపూర్ మండలంలో ఆకినేని వంవిధర్ కమలాపూర్‌కు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనం దొంగిలించి ఎవ్వరు గుర్తించకుండా ఉండడానికి ఇన్ని రోజులు రాకేష్ బంధువైన రాజబాబు భూపాలపల్లి వద్ద ఉంచి సోమవారం అమ్మడానికి నగరానికి తీసుకొచ్చారని ఒప్పుకున్నారు. వాహనంతో సహా కమలాపూర్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ద్విచక్రవాహనదారులు తమ వాహనాలను రక్షణ కలిగిన పార్కింగ్ ప్లేస్‌లోనే పార్క్ చేయాలని షాపింగ్ చేసేటప్పుడు ఆస్పత్రుల బయట పార్క్‌చేసినపుడు విధంగా వాహనానికి లాక్ చేసి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అక్రమ్, కానిస్టేబుల్స్ కృష్ణ, గౌస్ పాషా, శ్రీకాంత్ హోంగార్డ్ రవి తదితర సిబ్బంది ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులోఇద్దరికి జైలు శిక్ష

## మామునూర్ సీఐ క్రాంతి కుమార్

**మామునూర్, ఆగష్టు 22, ప్రభాతవార్త**



జాతీయ రహదారుల మీద ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా డ్రైవర్లు త్రాగి వాహనాలు నడపడం మూల ంగానే సంభవిస్తున్నాయి. ఇట్టి ప్రమాదాల నివారణకై మామునూరు ఇన్స్పెక్టర్ వి.క్రాంతి కుమార్, పోలీసు సిబ్బంది రాత్రి వేళలో తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి త్రాగినవారిమీద కేసులు నమోదు చేశారన్నారు. ఇందులో భాగంగా 1. తిమ్మాపురంకి చెందిన చెక్క గోపి, 2. న్యూశాయంపేటకు చెందిన సింగరబోయిన పరుషరాములు ఇద్దరిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా ఇద్దరినీ పరకాల సబ్‌జైల్‌కు పంపించారు మరో వ్యక్తి కాశిబుగ్గ కు చెందిన అరికల విజయ క్రిష్ణకు రెండువేల రూపాయల జరిమానా విదిండచం జరిగిందని సీఐ క్రాంతికుమార్ తెలిపారు. ఇక నుంచి వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, మద్యం త్రాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఇన్స్పెక్టర్ వి.క్రాంతి కుమార్ తెలియజేశారు.

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**జనగామ, ఆగస్టు22, ప్రభాతవార్త:**

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు మంగళపల్లి జనార్ధన్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రజాసంఘాల కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి మహాసభలు హైదరాబాద్‌లోని ఎల్‌బినగర్ భాగ్యనగర్ ఫంక్షన్‌హాల్ సీరిస్ రోడ్డలోజరిగే మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి దర్శనం వెంకటేశ్ మాట్లాడుతూ దేశంలో 53శాతం ఉన్న బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణగదొక్కుతున్నారని దుయ్యబట్టారు. ఈ మహాసభలలో బీసీలపై పాలకుల నిర్లక్ష్యం కారణంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి బీసీ సంక్షేమ శాఖ ద్వారా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ హక్కులు సాధించబడుతాయని, మన జనగామనుంచి ప్రతీ మండలం నుంచి ప్రతినిధులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఆదిసాయన్న, ఆకుల శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కమలాపురంలో దొంగల దోపిడి

## బంగారం, డబ్బులు ఎత్తు కెళ్ళారు

## గడ్డ పారలతో తలుపులు, బీరువా పగుల గొట్టారు

## క్లూస్ టీంతో వేళ్ళ ముద్రలు సేకరించిన సిబ్బంది

## త్వరలోనే దొంగలను పట్టుకుంటాం. ఎస్ఐ





**మంగపేట ఆగస్టు22, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురం ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న బాలాజీ హోటల్ యజమాని ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఆదివారం అర్ధరాత్రి గేటు తాళం పగులగొట్టి, వెనుక బాగంలో ఉన్న తలుపులను గడ్డ పగులుతో పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాను పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారం, వెండి, డబ్బులు ఎత్తుకెళ్ళినట్లు బాదితుడు వెన్న మోహన్‌రావు తెలిపారు.

బాదితుడి పిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ తాహెర్‌బాబా క్లూస్ టీంను పిలిపించి గేటు, తలుపుల వద్ద , బీరువా వద్ద వేలు ముద్రలు సేకరించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అర్ధ రాత్రి దొంగలు కమలాపురం గ్రామానికి చెందిన వెన్న మోహన్‌రావు హోటల్ యజమాని ఇంటిలో తలుపులు, బీరువా పగుల గొట్టి బంగారం, వెండి, డబ్బులు ఎత్తుకెళ్ళారని దొంగలను పట్టు కోవడానికి క్లూస్ టీం నమూనాలను సేకరించారు. సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తామని దొంగ ఎక్కడో ఒక్క చోట దొరుకుతారని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# కూలి పనికి వెళ్లి విద్యుత్ షాక్‌తో మృత్యువాత

## పరిహారం చెల్లించాలని ఇంటి ఎదుట ఆందోళన



**మల్హర్‌రావు, ఆగష్టు 22, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన జగన్నాథుల మల్లేష్(35) అనే యువకుడు కూలి పనికి వెళ్లి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మేనం సత్యనారాయణకు చెందిన పాత ఇంటిని విప్పేందుకు కూలీకి వెళ్లాడు. పాత ఇంటికి ఉన్న ఇనుప బొంగులను బిల్డింగ్ పైకి మోసుకొని వెళ్లే క్రమంలో పైనున్న హైటెన్షన్ విద్యుత్ తీగలకు ఇనుప బొంగు తగులడంతో జగన్నాథుల మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకులు, బంధువులు నష్ట పరిహారం చెల్లించాలని యజమాని ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న కొయ్యూర్ ఎస్ఐ-2 ప్రశాంత్ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మీతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మల్లేష్ మృతితో ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆకుటుంబంలో రోదనలు మిన్నంటాయి.

# మర్డర్ కేసులో యావజ్జీవ కారాగారం

**జనగామ, ఆగస్టు22, ప్రభాతవార్త:**

మర్డర్‌కేసులో యావజీవ కారాగార శిక్షతోపాటు రూ.5వేలు జరిమానాను జనగామ న్యాయస్తానం విధించినట్లు సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మండలం చీటకోడూరు గ్రామానికిచెందిన గంధమల్ల ఎల్లయ్య అనే నిందితుడు 2018లో కుటుంబ కలహాలతో ఓ వ్యక్తిని హత్యచేసిన కారణంతో జనగామపోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేయగా ఈ కేసు సోమవారం పూర్తిస్థాయి విచారణ నిమిత్తం జిల్లా న్యాయమూర్తి కె.శైలజ నిందితుడికి యావజీవ కారాగార శిక్షతోపాటు 5వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి సరైన శిక్షపడేలా పీపీఎ.భిక్షపతి వాదనలతో అప్పటి జనగామ ఎస్‌హెచ్‌వో యం. శ్రీనివాస్, సీడీవో ఎస్ తిరుపతి ప్రవేశపెట్టిన సాక్ష్యాలతో నిందితుడికి సరైన శిక్షపడినట్లు ప్రస్తుత సీఐ శ్రీనివాస్ తెలిపారు.

# మనస్తాపానికి లోనై విద్యార్థిని ఆత్మహత్య యత్నం

**ఖానాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త**



ప్రిన్సిపాల్ వేదింపులు తాలలేక ఓ విద్యార్థి మనస్థాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన ఖానాపురం కస్తూర్బా గురుకులంలో సోమవారం చోటు చేసుకుంది. విద్యార్థిని తెలిపిన వివరాల ప్రకారం మౌనిక అనే 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని యొక్క అక్క ఇదే పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసింది. ఇటీవల టీసీ సర్టిఫికేట్ కళాశాల నుండి చెల్లించాల్సిన 200 రుసుము చెల్లించకుండా తీసుకెళినట్లు దీంతో పలు మార్లు తన అక్క చెల్లించాల్సిన డబ్బుల కోసం పిన్సిపాల్ మౌనికను రెండు మూడు సార్లు మందలించడంతో మనస్థాపానికి లోనై రాన్‌ట్యాక్ కడుపునొప్పి మాత్రలు మింగినట్లు వెంటనే పాఠశాల సిబ్బంది ప్రాథమిక చికిత్స అనంతరం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించినట్లు ఆమె పేర్కొంది.

### ఎంఇవో వివరణ కోరగా....

ఇట్టి ఘటనపై ఎంఇవో రత్నమాలను వివరణ కోరగా పాఠశాలలో ప్రిన్సిపాల్ వేదింపులు చేయలేదని విద్యార్థిని తన స్నేహితురాలితో గొడవపడి క్షణికావేశంలో మాత్రలు మింగినట్లు వెంటనే విద్యార్థిని చికిత్సను అందించినట్లు ఆమె తెలిపారు.




## నేటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి



**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**

దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్ హత్యను నిరసిస్తూ నేడు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ కూడలి వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి ఏకు శంకర్ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని ఓ పాఠశాలలో మంచినీటి కుండలో ఉన్న నీళ్లను తాగినందుకు మూడవ తరగతి చదువుతున్న దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌ను టీచర్ కొట్టి చంపడం జరిగిందన్నారు. ఈ దరుణ ఘన మనసున్న మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరని కలచివేసిందన్నారు. ఈ సంఘటనతో దేశంలో ఇంకా కుటం ఎక్కడ ఉంది. అనే సొల్లు వాగుడు వాప వాళ్లకు గొంతులో ఎలక్కాయ పడ్డట్టు ఉందన్నారు. అదే సమయంలో ఇంత ఘోరమైన సంఘటన జరిగిన ఈ సంఘటనను ప్రధాన ప్రసార మాధ్యమాలలో ప్రధాన్యత ఇవ్వకపోవడం చూస్తే ఈ సంఘటనను మరింత ప్రజల్లోకి వెళ్లకుండా చూయడం వ్యక్తం చేశారు. పట్టణంలోని విద్యా సంస్థల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా సహకరించి విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని కోరార్, ఆర్ఎస్ఎస్ భావాజాలంతో భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనుధర్మ శాస్త్రాని రాయాలని కొందరు వ్యక్తులు పకడ్బంధీగా వ్యూహం పన్ని దళిత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల హత్యలు హత్యాచారాలు రోజు రోజుకు ఎక్కువవుతున్నా క్రమంలో ప్రభుత్వాలే ఇలాంటి మత్యలు ప్రోత్స హింస్తుందని అన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనర్టీ ప్రజలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అనగారిన వర్గాల పక్షాన ఉద్యమాలు చేస్తున్న ఉద్యమాలకు పెద్దపేట వేసి మన ఓటును మనమే వేసుకోవాలని రాభోయే రోజుల్లో భారత దేశంలో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు రాజ్యాధికారం వైపు కాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల ఇంచార్జి గోనెల రమేష్, ముదిరాజ్ ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్, మండల కార్యదర్శి కోయిల ప్రేమ్, నాయకులు ఒంటరి వరుణ్, కోయిల సాయి, తేజ, వక్కెల రాహుల్, పవన్, వినయ్, శివ, సంజయ్, అభి, లక్ష్మణ్, తరుణ్, సుభాష్, భాను, చరణ్, కళ్యాణ్, రణదీర్, సన్నీ, ఉదయ్, కిరణ్, బన్నీ, లోకేష్, రూపేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని జయా డిలాక్స్ థియేటర్ ఆవరణంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బొచ్చు భాస్కర్ అధ్యక్షతన పద్మభూషన్, డాక్టర్, మెగా స్టార్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ నేడు ఈ సమాజంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఏర్పడిన మొట్టమొదటి సారిగా సామాజిక సేవా కార్యవక్రమాల్లో స్పందించేది కేవలం చిరంజీవి అభిమానులేనని పేర్కొన్నారు. నేడు ఎంతో మంది ఆపదలో ఉన్న వారికి రక్తదానం జరుపుతందంటే అది కేవలం చిరంజీవి ఆనాడు నెలకొల్పిన స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిచ్చు సదానందం, బాచిక తిరుపతి సాంబయ్య, శ్రీనివాస్, ఆకుల కుమారస్వామి, చిరంజీవి, నాగరాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాల బహుకరణ

**పర్వతగిరి,ఆగస్టు 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 1991-1992 పూర్వ విద్యార్థులు పాఠశాల హెచ్ ఎం జలీల్‌కు 15 జాతీయ నాయకుల చిత్రపటాలను బహుకరి ంచారు. ఈ సందర్భంగా హెచ్ ఎం జలీల్ మాట్లాడుతూ జాతీయ నాయకుల చిత్రపటాలు బాహుకరించడం ద్వారా విద్యార్థులలో జాతీయ భావం, దేశభక్తిని నింపడానికో దోహదపడ్డారనీ 91-92 బ్యాచ్ వారిని అభినందించారు. పూర్వ విద్యార్థి పాక కుమారస్వామి మాట్లాడుతూ జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. భారత స్వాతంత్ర వజ్రోత్స వాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నిర్వహించినటువంటి ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కమిటీ మెంబర్లు వీరస్వామి జయరాజు కోరికమేరకు పాఠశాలకు రెండు సౌండ్ బాక్స్‌లను అందజేస్తామనీ హామి ఇవ్వడం



జరిగింది. పదవ తరగతిలో టాపర్లుగా నిలిచిన ఐదుగురు విద్యార్థులకు రెండు వేల చొప్పున ఇచ్చేందుకు 91-92 పూర్వ విద్యార్థులు అంగీకరించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చంద్రమౌళి పూర్వ విద్యార్థులు పాక కుమారస్వామి, గుర్రం యాదగిరి, కరీమిల ప్రసాద్, జూలపల్లి రత్నాకర్, జిల్లా ధర్మయ్య, పెండ్యాల సత్యనారాయణ, అక్కల కరుణాకర్, ఎర్రంశెట్టి సంపత్, నరకుడి రవి, కుమారస్వామి, సోమేశ్వర చారి, అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన పర్వతగిరి పోలీసులు



**పర్వతగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

సోమవారం పర్వతగిరి ఎస్సై దేవేందర్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో పర్వతగిరి నుండి అన్నారం వెళ్ళు బైపాస్ రోడ్‌లో గల నాలుగు చోట్ల రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఉండి వాహనదారులకు యాక్సిడెంట్ అయ్యి ప్రమాదాలు జరుగుతున్నవి. అట్టి గుంతలను సిమెంట్ మరియు కాంక్రీటుతో పూర్చడం జరిగింది.

## వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న



**రాయపర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

భూస్వాములు, పెత్తందారుల నుండి వెనుకబడిన వర్గాల ప్రజల కోసం పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని దళిత శక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ)మండల అధ్యక్షుడు గారే వెంకటస్వామి అన్నారు. డీఎస్‌పీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ ఆదేశాల మేరకు జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 16 వ శతాబ్ధంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్, భూస్వాములు, నిజాం నవాబులు, మొగల్ రాజులపై పోరాటం చేసి సబ్బండ వర్గాలకు స్వరాజ్యాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు నారగోని సాంబయ్య, భూర్గ నవీన్ గౌడ్, చిర్ర ఎల్లయ్య, బుడిద అశోక్, గారే నరేష్, గారే రాకేష్, ఐత రాకేష్, గారే దయాకర్, గారే యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ ముగింపు వేడుకలు

**రాయపర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరిగే స్వాతంత్ర భారత వజ్రోత్స వ ముగింపు వేడుకలో రాయపర్తి మండల నాయకులు ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ , సర్పంచ్‌లు రెంటాల గోవర్ధన్ రెడ్డి, గారే నర్సయ్య, బోనగిరి ఎల్లయ్య, కర్ర సరిత రెడ్డి, చిన్నాల తార శ్రీ, ఎంపీటీసీలు ఐత రాంచందర్, భూక్య గోవింద్ నాయక్, పూస మధు, అష్రాఫ్ పాషా పాల్గొన్నారు.



## కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె



**నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వీఆర్ఏల సమ్మె సోమవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. అంబేద్కర్ సెంటర్ వద్ద వీఆర్ఏలు మానవహారంగా ఏర్పడిన నినాదాలు ఇచ్చారు. నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాళణ రాష్ట్ర వీఆర్ఏ జేసీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేయకు నిర్ణయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 10గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శాంతియుత సమ్మె కొనసాగించారు. ఇట్టి సమ్మెను ముఖ్యమంత్రి హామీలు వీఆర్ఏలకు పేస్కేలు జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఇటి డిమాండ్స్ ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చే వరకు ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామని రాష్ట్ర వీఆర్ఏలు నిర్ణయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల వరంగల్ జిల్లా జేఏసి జిల్లా కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, నెక్కొండ మండల జెఏసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహారా తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ ముగింపు వేడుకలు

**వైరా, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:**

వైరాలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో సోమవారం 75వ స్వతంత్ర వజ్రోత్స వ ముగింపు వేడుకలను ప్రిన్సిపాల్ ఎం. లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలురకాల నృత్యాలను చేసి జాతీయత స్వతంత్రతను గురించి చాటి చెప్పే విధంగా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావులు విద్యార్థులకు పలు నృత్యాల్లో ప్రతి కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన వజ్రోత్సవాలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాలు ఈనెల 8నుంచి 22వరకు నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాల ముగింపు సోమవారం నిర్వహించారరీ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని స్వాతంత్ర్యాన్ని సాధించిందన్నారు. గత 14రోజులుగా కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు నిర్వహించిన క్రీడలు, పాటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ బహుమతులు అందచేశారు. సమావేశంలో కళాశాల ఏఆర్‌కిష్టయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**– మహిళా కళాశాలలో ఘనంగా ముగింపు వేడుకలు..:**

యూనివర్శిటి మహిళా కళాశాల సుబేదారిలో స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపువేడుకలు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌ఎల్.సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యులు అయిన ప్రొఫెసర్ టి.ఉమామహేశ్వరి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం క్రీడలలో విజయం సాధించిన విన్నర్స్ అండ్ రన్నర్స్‌కి ఎన్‌వ్‌ఎస్ ఏడురోజుల సమ్మర్ స్పెషల్‌క్యాంపు వాలంటీర్లకు బహుమత్రి ప్రధానం చీఫ్‌గెస్ట్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కవిత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## హన్మకొండ వార్త




## కేయూ స్నాతకోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ఈనెల 25వ తేదీన జరిగే కేయూ స్నాతకోత్సవానికి సంబంధించిన ఇన్విటేషన్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ సోమవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ యూనివర్శిటి ఛాన్సలర్ డాక్టర్ తమిళసై సౌందర్య రాజన్‌కు హైదరాబాద్‌లో అందచేశారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనవని, ఈనెల 30 చివరితేదీ వరకు ఉందని, మండలకేంద్రంలోనిబాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతాలక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహిణులు, పదవ తరగతి ఫెయిల్ అయినవారు ఇంటర్ ఫెయిల్ అయినవారు చదువు మధ్యలో మానివేసిన వారు చిన్నా చితక ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నవారు వారి యొక్కప్రమోషన్ కొరకు కూడా ఈ విద్యను అభ్యసించవచ్చునన్నారు. ఓపెన్ ఇంటర్ కొరకుకావాల్సిన ధ్రువపత్రాలు ఎస్ఎస్‌సీ మెమో, కులము, ఆధార్‌కార్డు, రెండుఫోటోలు, పదవ తరగతి కొరకు టీసీ, బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రెండుఫోటోలు ఇవ్వాలని, ఇంటర్మీడియట్‌ప్రవేశ రుసుము రూ.2వేలు, పదవ తరగతి ప్రవేశ రుసుము రూ.1650, కులము సర్టిఫికెట్ ఉంటే కొద్దిమేర ఫీజు మినహాయింపు ఉంటుందన్నారు. ఉచిత పుస్తకాలు, 30రోజుల ప్రత్యేక తరగతులు ఆది, రెండవ శనివారాల్లో నిర్వహించబడుతాయని తెలిపారు. ప్రవేశం పొందిన వారు తప్పకుండా క్లాసులకు హాజరు కావాలని తెలిపారు. సందేహాలు ఉంటే పాఠశాల ఇంటర్మీడియట్ సహాయక అనుసంధాన కర్త బి.వినోల్యకల్పనను సంప్రదించాలని తెలిపారు.

## గీతాకార్మికుడికి పరామర్శ



**చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో గీత కార్మికున్ని ఆ సంఘ బాధ్యులు సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మంద అఖిల్ ఇటీవలే తాడిచెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ గ్రామానికి చేరుకొని బాదితున్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. తగిన ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు దొనికెల సారంగపాణి, అంబాల రాజగోపాల్, మండల అధ్యక్షుడు లింగాల వెంకన్నగౌడ్, గ్రామ సంఘం అధ్యక్షుడు పులి చిన్న రమేష్‌గౌడ్, మంద వెంకటేశ్వర్లు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ ముగింపు వేడుకలు

**వైరా,ఆగస్ట్22,ప్రభాతవార్త:** వైరాలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో సోమవారం 75వ స్వతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకలను ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలురకాల నృత్యాలను చేసి జాతీయత స్వతంత్రతను గురించి చాటి చెప్పే విధంగా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావులు విద్యార్థులకు పలు నృత్యాల్లో ప్రతి కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు.

## మానవతా ధృక్పథంతో పాపకు ఆర్థికసాయం

### అందచేసిన సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వీరభద్రరావు



**శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలో బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ డైమండ్‌జూబ్లీ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ వీరభద్రరావు పాల్గొని స్కూల్ విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేక్రమంలో నిరుపేద విద్యార్థిని అయిన ఐరబోయిన ఐశ్వర్య గత మూడుసంవత్సరాల క్రితం గుండె ఆపరేషన్ జరిగిందని, తెలుపగా వారి కుటుంబం పేదరికం కావడంతో పాప ఆరోగ్యం సరిగా లేకపోవడంతో అది గమనించిన శాయంపేట ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు, సీఐ శ్రీనివాసరావు ఇద్దరు కలిసి విద్యార్థిని ఐశ్వర్యను వారి కుటుంబ సభ్యులనుపోలీస్‌స్టేషన్‌కు పిలిపించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఎవరైనా దాతలు ఉంటే ఐశ్వర్యకు సహాయం చేసి పాప భవిష్యత్‌కు సహాయపడాలన్నారు. విద్యార్థితోపాటు ప్రధానోపాధ్యాయురాలు సీతాలక్ష్మి, పీఈటీ కరిత శాండి, సర్పంచ్ కందగట్ల రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ ముగింపు సమావేశం

**శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా మండలకేంద్రంలోని బాలికల హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవ వేడుకల ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ముగ్గులు వేసి దేశభక్తి గీతాలను ఆలపించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాలరూరల్ సీఐ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని, మహనీయుల అడుగుజాడల్లో నడవాలని, ఒడిదుడుకులు ఎన్నిఎదురైనా కృషి పట్టుదలతోముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులకు పారితోషికంతోపాటు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పాఠశాల రవీంద్రచారి, ఉపాధ్యాయులు శంకర్‌బాబు, కరుణ, లీలావతి, యోగిత, కరితాకుమారి, కల్పన, నాగలత, ఓఎస్ వోభారాని పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమం




**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

యూనివర్శిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్‌టెక్నాలజీ (కో ఎడ్యుకేషన్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వారంరోజుల మెగా క్యాంప్ చివరి రోజు ముగింపుకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వాలంటీర్‌లకు ప్రశంసాపత్రాలు అందచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధకాలేజీలకు సంబంధించిన 120 ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి, కోఆర్డినేటర్ ఈసం నారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్, డాక్టర్ ఆర్.మేఘనరావు, ప్రోగ్రాం ఆఫీసర్ మహమ్మద్ అసిం ఇక్బాల్, ఇ.రాజేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ర్రాష కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్



**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వ్యావస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ ఇందుకు సంబందించిన నియామకపు ఉత్తర్వులు సోమవారం జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులందరిని సమన్వం చేస్తూ తసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఏళ్ల తరబడిగా పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామన్నారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు గౌడ సంఘం భలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల శ్రీనివాస్‌గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.




## ఈసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం



నర్సంపేట, ఆగస్టు 22,ప్రభాతవార్త

పట్టణంలోని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ చెల్లెలు కొడుకు (మేనల్లుడు) అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన గుగ్గిళ్ల ప్రణయ్ తెలంగాణా ఈసెట్ 2022 లో ఈఈఈ విభాగ ంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సందర భ్ంగా స్వయంకృషి సంస్థ కార్యాలయంలో శాలువాతో ప్రణయ్‌ని ప్రభాకర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్టేట్ ర్యాంకర్ ప్రణయ్ మాట్లాడుతూ తన ఈ విజయానికి తల్లిదండ్రులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉపాధ్యాయుల, సాయి మేధా కోచింగ్ సెటర్‌ల ప్రోత్సాహం ఎంతో దోహద పడినదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వయం కృషి సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ప్రణయ్ తల్లిదండ్రులు గుగ్గిళ్ల రాజశ్రీ, శ్రీనివాస్, సోదరి కీర్తి శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వెంకటేశ్వర్లు మరణం ఉద్యమానికి తీరని లోటు

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:

సిపిఐ రాష్ట్ర మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు మరణ ం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు.సిద్ది వెంకటేశ్వర్లు ఆదివారం సాయంత్రం 5 గంటలకు అనారోగ్యంతో హైదరాబాద్‌లో మరణించారు.కమ్యూనిస్టు ఉద్యమంలో విద్యార్థి దశ నుండే ఉద్యమాలు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఖమ్మం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడు పర్యాయాలు పని చేసి ఉమ్మడి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పని చేసి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐనీ నిర్మాణం చేస్తూ దోపిడి లేని సమాజం నిర్మించాలని కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి నిస్వార్థంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజల్ని చైతన్య పరిచే ప్రజా పోరాటాల్లో ముందుండి పోరాడిన నాయకుడు సిద్ధి వెంకటేశ్వర్లు అలాంటి నాయకుడి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆయన బాటలోనే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నడవాలని పంజాల రమేష్ అన్నారు. సోమవారం అంబేద్కర్ సెంటర్లో సిద్ధి వెంకటేశ్వర్లు ఫోటోకు నివాలి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాల కవిత, సిపిఐ నాయకులు మమత, ఎస్ కే భాష, సరోజన, వీరు సందీప్, సారమ్మ పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ

నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త

నెక్కొండ మండలం నాగారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ జల్లె సుదర్శన్, ఉపసర్పంచ్ అటికె సుభద్ర, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్‌టెడ్డి, వార్డు మెంబర్లు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, రైతులు గ్రామ పెద్ద సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మంజూరికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ముగిసిన వజ్రోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఎంతో వైభవంగా ముగిసాయి ఈ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులంతా జాతీయ జెండాలు చేబూని 75వ అంకెల్లో కూర్చొని అలరించారు. వీటిని చూసిన తొటి గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సంస్కృతిక క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ ఉపాధ్యాయులు రమణారావు, శ్రీనివాస్, బాలాజి రావు, ఉదయ్‌కుమార్, రవికుమార్, మాధవి, సుందర్, మురళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో 15 రోజుల పాటు కొనసాగిన వజ్రోత్సవ వేడుకలు వైభవంగా ముగిసాయి, కాగా ప్రతిభ చాటుకున్న విద్యార్థినీలకు మాజీ జడ్పిటిసి రాంరెడ్డితో పాటు ఏపివో చేతుల మీదుగా సర్టిఫికెట్లను పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక అమీనాబాద్‌లోని మోడల్ పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా ముగిసాయి. గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ ముఖ్య అతిథిగా పాల్గనగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు శృతి, భవాణి, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త

వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏలు నిరవదిక సమ్మె సోమవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 29 రోజుల నుండి నిరవదిక సమ్మె చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దపల్లి రాజు, పర్లపల్లి రవీందర్, గై. నాగరాజు, మురళి, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## నేడు రాష్ట్రవ్యాప్త జూనియర్ కళాశాలల బందును విజయవంతం చేయండి



నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ తేజావత్ శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం చర్యలు తీసుకోవడ ం నిర్లక్ష్యం వహిస్తుంది.గత 8 సంవత్సరాల నుండి కార్పొరేట్ శక్తులు తెలంగాణ వ్యాప్తంగా విస్మరిస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా మార్గదర్శకాలను విస్మరిస్తూ అక్రమంగా సంస్థలు నిర్వహిస్తున్న ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడ ం లేదని ఇంటర్ కళాశాలల అనుమతి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిబంధన ఉల్లంఘిస్తూ తీవ్రమైన ఘటనలు మినహాయిస్తూ విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కళాశాలలను సీజ్ చేసి కఠినంగా వివరించాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలకు అనుబందంగా హాస్టల్ నిర్వహిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న కళాశాలలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలి.కార్పొరేట్ శక్తుల ఆగాడాలను అరికట్టాలి అధిక ఫీజులు నియంత్రించేలా ప్రభుత్వం ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల దేవేందర్, కార్యకర్తలు రాజు, రోహిత్, రమేష్, అఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయలి....

ఆగస్టు 23న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజా ప్రదర్శన నిరసన ర్యాలీ ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్ నుండి మున్సిపాలిటీ కార్యాలయం మీదుగా అంగడి బజార్ అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితరన్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ఇంచార్జి అందె రవి, మునిగ యాకోబు, వేలు ్రగొండ రాజు, పూల శ్రీధర్, ముద్రబోయిన సాంబయ్య, కర్ణకంటి రాజన్న, గుగ్గిళ్ల రాజశేఖర్, సదయ్య, గడ్డం వేణు, దామెర సుధాకర్, మాతంగి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి



దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కీటక జెనిత వ్యాదుల నివారణ అధికారి డాక్టర్ మధుసుదన్ అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏఎన్ఎంలకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ చికెన్‌గున్యా, మలేరియా, టీబీ, బోదెకాలు వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాదులను సర్వే చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో వ్యాదులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికుమార్, హెచ్ఈవో సాంబయ్య, సీహెచ్‌వో మేరి, సూపర్‌వైజర్ రవీందర్, ఏఎన్ఎంలు అరుణ, సరస్వతి పాల్గొన్నారు.

## సీనియర్ మేట్లకు అవకాశం కల్పించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న సీనియర్ మేట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా అవకాశం కల్పించాలని పలువురు మేట్లు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏపివో అరుణకు వినతిపత్రం అదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనుల నిర్వాహణలో తాము ఎంతో కీలక బాధ్యలు నెరవేర్చామన్నారు. ఇందుకు గాను ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన కొత్త గ్రామపంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సస్పెండ్ అయిన, మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలు మేట్లతోనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. తమ యొక్క పనితీరును గుర్తించి ప్రభుత్వం మానవత దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో స్వామి, నవత, మౌలాన, శేఖర్, శ్రీనివాస్, ఉన్నారు.



# లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి

### విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షులు మడిపోజు మహేష్

*వెంకటాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షులు మడిపోజు మహేష్ అన్నారు. మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. గ్రామంలోని విశ్వ బ్రహ్మణ సంఘం దీక్షా శిభిరాన్ని సందర్శించి వారి సం ఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవిపేటను నూతన మండలంగా ఏర్పాటు చేస్తే చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు పరిపాలన సులభతరం అవుతుందని అన్నారు. అన్ని రకాలుగా అర్హత ఉన్న గ్రామాని న్న మండలంగా వెంటనే ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు కుమారస్వామి, మండల సాధన సమితి నాయకులు తండ రమేష్, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, తండ నగేష్, జిముడ రాజు, ఆంతగిరి రాజు, సాద శంకర్, బొల్లవేని రమేష్, గోందు సారంగపాణి, విశ్వ బ్రహ్మణ సంఘం సభ్యులు కడవెండి రవీంద్రాచారి, కడివెండి తిరుపతి, మడోపోజు చంద్రమౌళి, మడిపోజు రాజమొగిలి, బోనాల జగన్, సాంబయ్య, రాదాకృష్ణ, రాజు, హరీష్, నరేష్, సదానందం, శ్రీనివాస్, కిరణ్, వెంకటేష్, కోటి, సమ్మయ్య, సదయ్య, కృష్ణాచారి, రవీంద్రాచారి, రమణాచారి, రమేష్, సత్యనారాయణ, ఎర్రోజు చంద్రమొగిలి, పాల్గొన్నారు.

**మండల సాధన సమితి ఆధ్వర్యంలో మానవహారం...**

లక్ష్మీదేవిపేట మండల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. రిలే నిరాహార దీక్ష 30 వ రోజుకు చేరిన నేపథ్యంలో ఈ మానవహారం నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు.



# విద్యాశాఖ ఆధ్వర్యంలో 75 కిలోమీటర్ల బైక్ ర్యాలీ

*ములుగు, 22, ప్రభాతవార్త :*

స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల ద్వి సప్తాహ ముగింపు కార్యక్రమంలో భాగాంగా ములుగు విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం 75 కిలో మీటర్ల బైక్ ర్యాలీ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం నుండి ఉపాధ్యాయులు తిరంగ్ బైక్ ర్యాలీని డిసిఈబి సెక్రటరీ విజయమ్మ, ఎంఈఓ సామల శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ములుగు నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గోవిందరావుపేట, పస్రా తాడ్వాయి మీదుగా ఏటూరునాగారం ఐటిడిఏ జంక్షన్ వద్దకు చేరుకోగా ఆకులవారి గణపురం ఆశ్రమ పాఠశాల, కెజిబివి విద్యార్థినిలు బైక్ ర్యాలీ చేసే ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. అక్కడి నుండి ముల్లకట్ట బ్రిడ్జి వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం 14 రోజులు పలు కార్యక్రమాలను విద్యాశాఖ విజయవంతంగా నిర్వహించిందని తెలిపారు. వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సమ్మారావు, డీఈఓ కార్యాలయం కో ఆర్డినేటర్లు సాంబయ్య, అర్శం రాజు, రమాదేవి, జిల్లా సైన్ అధికారి అప్పని జయదేవ్, డీసీఈబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజు, ఎంఈఓ గొంది దివాకర్, వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు కేశవరావు, ఉపాధ్యాయులు హమీద్, రవి, రమేష్, నాగేశ్వర్ రావు, రాజేశ్, మల్లయ్య, దేవి వరప్రసాద్, రాజు, జవహర్, స్వరూప్ సింగ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లంపల్లి మండల సాధన సమితి పోరాటం ప్రజల్ని కదిలించింది

### --- టిఆర్ఎస్ నాయకులు రాజీనామా చేసి ఉద్యమం చేయాలి: బిఎస్పీ డిమాండ్

### --- మల్లంపల్లి మండల సాధన ప్రజా ఉద్యమంగా మారింది: గుర్తూరుతండ సర్పంచ్

*ములుగు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త*

మల్లంపల్లి మండల సాధన సమితి 27వ రోజు రిలే నిరహార దీక్షలో సాధన సమితి నాయకులతో పాటు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి హామి మేరకు మండలంగా ఏర్పాటు చేయాలని, మూడు సంవత్సరాలకు పైగా సాధన సమితి చేస్తున్న ఉద్యమాలకు తన మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. సాధన సమితిని అణిచివేసే కుట్రలు సరైనవి కావని హితవు పలికారు. చిత్తశుద్ధితో చేసే ఉద్యమాలకు ప్రజల మద్దతు ఉంటుందని, మల్లంపల్లిలో టీఆర్ఎస్ నాయకులు ఉద్యమం పేరిట దీక్షా శిభిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ముఖం చూపలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. గుర్తూర్‌తండ సర్పంచ్ అమర్‌సింగ్ మాట్లాడుతూ సాధన సమితి నిఖార్సైన ఉద్యమం చేస్తుందని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని అన్నారు. అన్ని గ్రామాల ప్రజల మద్దతు సాధన సమితి ఉందని తెలిపారు.

**--- బిఎస్పీ నాయకుల సంఘీభావం**

బిఎస్పీ మహిళా నాయకురాలు తిరుమల మాట్లాడుతూ మల్లంపల్లి సాధన సమితి తమ ఊరు కోసం కొట్లాడుతున్న తీరు మంగపేట, రాజుపేటలో ఉన్న తమని కూడా కదిలించిందని, కొత్త మండలాలలో మల్లంపల్లిని ప్రకటించకపోవడం పట్ల కేసీఆర్‌కు ఎందుకు వివక్ష అని విమర్శించారు. బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నం మోహన్ మాట్లాడుతూ టీఆర్ఎస్ నాయకులు టెంట్ వేసుకుని మేముకూడా చేస్తున్నం అని నటించడానికి కాకుండా రాజీనామా చేసి ఉద్యమం చేయాలని ఆయన మండిపడ్డారు. బిఎస్పీ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ రామ్మోహన్ మాట్లాడుతూ మల్లంపల్లి మండలం రాకపోతే ప్రజలే తెరాసకు బుద్ధి చెప్తారని అన్నారు. రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్ మాట్లాడుతూ మండల సాధన సమితి పోరాట పటిమకు ప్రభుత్వం మండలాన్ని ప్రకటించాల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

### హెచ్.ఎం సమీండ్ల వీరెందర్

*ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

విద్యార్థులు తమలో దేశభక్తిని పొందించుకోవాలని, మంచి క్రమశిక్షణతో మెలగాలని ప్రధానోపాధ్యాయులు సమీండ్ల వీరెందర్ అన్నారు. 75వ



స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ ముంగింపు కార్యక్రమం మండలంలోని జంగాలపల్లి లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల్లో దేశనాయకుల గురించి, స్వాతంత్ర్య సమరయోధుల గురించి ఉపన్యాసించారు. దేశం కోసం పోరాడి ప్రాణాలొదిలిన అమర వీరులను స్మరించుకోవాలని ఆయన సూచించారు. జాతీయ సమైక్యత కోసం ప్రతి విద్యార్థి పాటుపడాలని, ఒక సైనికుడిలా దేశభక్తిని కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. వీరభద్రయ్య, ఆర్. క్రిష్ణమూర్తి, బి. సుధాకర్, అరుణ కుమారి, బి. మంజుల, విజయ తదితరులు పాల్గొన్నారు.

# బాబు కుటుంబానికి దేవ్‌సింగ్ పరామర్శ

*ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన కొడపాక బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న భూక్య దేవ్



సింగ్ మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) సోమవారం బాబు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. నిత్యావసర వస్తువులతో పాటు రైస్ బ్యాగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు కుటుంబానికి తాము ఎల్లవేళల అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, అయిత శ్రీను, సింగారపు సంపత్, కుమార్ పాడియా, రుద్రారపు అయిలయ్య, ప్రభాకర్, భీముడు, భాస్కర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి బాసర సీట్లలో సత్తా చాటిన బండారుపల్లి మోడల్ స్కూల్

*ములుగు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త*

22న ప్రకటించిన బాసర అడ్మిషన్‌లలో మోడల్ స్కూల్ బండారుపల్లికి చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులైన పెంట అనూష, గండ్రత్ మన్విత, దేవిరెడ్డి ప్రీతిరెడ్డి, కంచ చరిత, ముక్కల సహస్ర నందిని, ఇండ్ల స్వాతి, యంపటి వర్షిణిరెడ్డి, బానాల వెన్నెల, నల్ల అఖిలరెడ్డి, లావుడ్య యువరాజు లను ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ రవిప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

## నలుగురికి విద్యార్థులకు ట్రిపుల్ఐటి బాసరాలో సీట్లు






**దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానాపాధ్యాయుదు రెడ్డి ప్రవీణ్కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో నలుగురి విద్యార్థులకు బాసరా ట్రిపుల్ఐటిలో బత్తుల రాజేష్, చిరారి సుప్రియ, నల్లబెల్లి శ్రీవిద్య, ఇనుముల సుభాష్లకు సీట్లు సాధించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు.నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్,జనార్దన్, మహేష్, సుశీల, కరుణ, వెంకన్న, పీఈటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువు..!

## ఇబ్బందులు పడుతున్న టీచర్లు- పట్టించుకోని అధికారులు



**శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

గర్భవతులకు,, బాలింతలకు, 0-5సంవత్సరాల పిల్లల వరకు అనేక పథకాల ద్వారా ప్రభుత్వం సేవలందిస్తున్న అంగన్వాడీ స్కూల్ ఎంతో ప్రాముఖ్యత కలిగింది. అటువంటి అంగన్వాడీ స్కూల్కు సొంత భవనం లేకుండా అద్దెదిలో సేవలు కొనసాగిస్తున్న వైనం. శాయంపేట మండలంలోని మొత్తం 58అంగన్వాడీ సెంటర్లు ఉండగా 8సెంటర్లకు సొంతభవనాలు ఉన్నాయి. కొత్తగట్టుసింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఈ ఊర్లో 350కుటుంబాలు దాదాపు 1200మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ఊరికి అంగన్వాడీ స్కూల్ మూడు అందుబాటులో కి వచ్చినా ప్రభుత్వం ఒంతభవనం లేకపోవడంతో అంగన్వాడీ స్కూల్ను సరైన వసతులు లేని ప్రాథమిక పాఠశాలలో ఒకేగదిలో మూడుసెంటర్లు నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు రావడం వలన అక్కడ ఉన్న పోషకాహార పదార్థాలు తదితర వస్తువులతడిసి ముద్దవుతున్నాయని, స్కూల్ చుట్టూ పిచ్చిమొక్కలు ఉండడం వల్ల విషపురుగులు వస్తాయని పిల్లలను అంగన్వాడీ స్కూల్కు పంపించడానికి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతు స్కూల్కు పంపించడానికి నిరాకరిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అంగన్వాడీ స్కూల్కు సరైన దారి కూడా లేదు. అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎన్నో పర్యాయాలు అంగన్వాతీ సొంత భవనానికి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఈ గ్రామంలో ఐదుసంవత్సరాల లోపు పిల్లలు 33మంది ఉన్నారు. బాలింతలు, గర్భవతులు 33మంది ఉన్నారు. ఇక్కడున్న గ్రామస్తులు పలుపర్యాయాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం లకపోయింది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ టీచర్అద్దెచెల్లించుకుంటు గదిలోనేఅంగన్వాడీ స్కూల్ను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లలకు టీకాలు వేయుంచుకునేందుకు అక్కడికి వచ్చిన బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలు కూర్చోవడానికి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోనే ప్రభుత్వ భూములు ఉన్నా ప్రభుత్వానికి అంగన్వాడీ భవన నమూనా పంపించినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. అంగన్వాడీ స్కూల్ను త్వరగా నిర్మించాలని ఎమ్మెల్యేను కోరామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపి అంగన్వాడీ సొంత భవనం ఏర్పాటు చేయాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## 25న భూనిర్వాసితుల అభ్యంతరాలపై విచారణ

**మహదేవపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, కన్నెపల్లి శివారు నుండి జాతీయ రహదారికి సంబంధించి వచ్చిన అభ్యంతరాలపై ఈనెల 25 గురువారం విచారణ జరుగుతుందని ఎంపిపి బి.రాణిబాయి-రామారావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

రెవెన్యూ డివిజనల్ అధికారి, జాతీయ రహదారి వరంగల్ ఈఈ, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే డిపార్ట్మెంట్ భూపాలపల్లి, ఎన్హెచ్ ఏఈఈ, తహశీల్దార్ విజేందర్, కన్సల్టెంట్ తదితరులు కాళేశ్వరం రానున్నారని తెలిపారు. కాళేశ్వరం ఎంపిటీసీ, కాళేశ్వరం, మెట్పల్లి సర్పంచ్లతో పాటు భూనిర్వాసితులు హజరు కావలని ఎంపిపి తెలిపారు.

# నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతాం

## ఎంపిపి,మేజారిటీ జిపి పాలకవర్గం



**నెల్లికుదురు, ఆగస్టు 22,ప్రభాతవార్త**

ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మండలాల్లో ఒకటైన ఇనుగుర్తిలో కి ఎట్టి పరిస్థితిలో తమ గ్రామం మేచరాజుపెల్లిని చేర్చొద్దని, మండల వ్యవస్థ ఏర్పాటు ఐనప్పటి నుండి మేము కొనసాగుతున్న మండలం నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతామని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్రావు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులు 5వ వార్డు సభ్యులు అంగోతు నీల,7వ వార్డు సభ్యులు ఎర్రం స్వరూప,8వ వార్డు సభ్యులు పెద్దగాని సుగుణమ్మ ( మేచరాజుపెల్లి ఉప సర్పంచ్),9వ వార్డు సభ్యులు అన్వర్,3వ వార్డు సభ్యులు గొడుగు వెంకన్న,6వ వార్డు సభ్యులు దేగల వెంకన్నలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మేము ఇనుగుర్తి మండలంలో తమ గ్రామం మేచరాజుపెల్లి గ్రామాన్ని చేర్చాలా వద్దా అనే అంశంపై గ్రామసభ నిర్వహించగా దాదాపు 4వందల మంది హాజరైన సమావేశంలో 90శాతం పైగా నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతామని సిఫారస్ చేయగా,కేవలం 10శాతం మంది మాత్రమే ఇనుగుర్తి మండలం వైపు సిఫారస్ చేశారన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీ పాలక వర్గం విషయంలోకి వస్తే మొత్తం 10మంది వార్డు సభ్యులకు గాను 07మంది వార్డు సభ్యులు ముక్తకంఠంతో నెల్లికుదురు మండలంలోనే కొనసాగటానికి తీర్మానానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

కానీ సదరు గ్రామసర్పంచ్ వార్డు సభ్యులకు తెలియకుండా గ్రామసర్పంచ్ స్వంతంగా తన లేటర్ప్యాడ్పై ఇనుగుర్తి గ్రామంలో చేరుతామంటూ ఇచ్చిన అపత్రం చెల్లనేరదన్నారు.ఈ విషయంపై సోమవారం జిల్లా కలెక్టర్ శశాంకకు వివరిస్తూ వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.

**నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలి :**
**3,5,6,7,9,10వ వార్డు సభ్యులు**

మాగ్రామాన్ని ఎట్టిపరిస్థితుల్లో నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలి, మాకు తెలియకుండా సర్పంచ్ తన ఇష్టానుసారం ఇనుగుర్తి మండలంలోకి వెళ్తామన్నట్లు లేటర్ ఇచ్చారు,కానీ మేము ఒప్పుకోం.నూతన మండలం ఇనుగుర్తిలో కలువడం వలన మా గ్రామం డివిజన్ మార్పుతో అనేక దూరం పోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న మండలం నెల్లికుదురు తొర్రూరు డివిజన్లో ఉండటం వలన స్వల్ప దూరమే ఉండి ఇటు మండలం పనులు,అటు రెవెన్యు డివిజన్ పనులను ప్రజలు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది.ఎక్కువ మంది గ్రామప్రజలు,వార్డు సభ్యులు నెల్లికుదురు మండలంలో కొనసాగడానికి సిద్దంగా ఉన్నాం.మమ్ముల్నీ కాదని సర్పంచ్ ఒక్కడు ఇచ్చిన లేటర్ చెల్లదని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు వినతి పత్రంతో ఫిర్యాదు చేశాం.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన సెయింట్ మేరీస్ విద్యార్థి

**జనగామ టౌన్, ఆగస్టు22, ప్రభాతవార్త:**



జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచలోని మినీస్టేడియంలో ఈనెల 20న జనగామ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో సుమారు మూడువందల నుంచి నాలుగువందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. డిస్కస్త్రో జూనియర్ విభాగంలో వ్యాయామ ఉపాధ్యాయులు గుణవర్ధన్,రాజు, నర్సింహ, హేమలత ఆధ్వర్యంలో9వ తరగతి చదువుతున్న ఎస్.శ్యామ్సాయి అనే విద్యార్థి అత్యంత ప్రతిభను కనపర్చి ఈనెల 24,25తేదీలలో మెదక్లోని ఇందిరగాంధీ స్టేడియంలో జరిగే 8వ తెలంగాణ రాష్ట్రస్థాయికి జరగబోయే అథ్లెటిక్స్లోపాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జైమోన్థామస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థి శ్యాంసాయిని అభినందించారు.

# మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

## హైకోర్ట్ అడ్వకేట్ రమేష్కుమార్



**స్టేషన్ఘన్పూర్, ఆగస్టు22, ప్రభాతవార్త:**

మండలంలోని మీదికొండ వాస్తవ్యులు హైకోర్టు అడ్వకేట్ మల్లెబోయిన రమేష్కుమార్ జన్మదినం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో భాగంగా తహసీల్దార్ పూల్సింగ్ చౌహాన్, డిప్యూటీ తహసీల్దార్ రామారావులతో కలిసి రమేష్ మొక్కలు నాటారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ అడవులు అంతరించి పోవడంవల్ల రోజురోజుకు వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. మొక్కలు నాటడం వల్ల అడవుల శాతం పెరిగి సకాలంలో వానలు కురిసి పంటలు పండుతాయని తెలిపారు. చెట్లు మనం విడిచిన కార్బన్డైఆక్సైడ్ను పీల్చుకుని మనకు కావాల్సిన ఆక్సిజన్ను అందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్సత్యనారాయణ, సుష్మ, వంశీ, నాగరాజు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీటుసాధించిన నిఖిల్

**పాలకుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త:**



మండలంలోని విస్నూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి మాటూరు నిఖిల్ బాసరలోని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో 9.8జీపీఏ సాధించిన నిఖిల్ గతంలో ఎంఎంఎస్కు ఎంపికై అందరి మన్ననలు పొందాడని, ట్రిపుల్ ఐటీలో సీటుసాధించిన విద్యార్థిని ఉపాధ్యాయబృందం, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు తోటివిద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# ట్రిపుల్ ఐటికి ఎంపికైన ముప్పారం విద్యార్థిని

**నెల్లికుదురు, ప్రభాతవార్త**



మండలంలోని చిన్నముప్పారం జడ్పిఎచ్ఎస్లో 2021-22 విద్యాసంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో 9.8గ్రేడ్ మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండల టాపర్గా నిలిచిన తమ పాఠశాల విద్యార్థిని పెంతల గీతకు బాసర ట్రిపుల్ఐటిలో సీటు సాదించినట్లు పాఠశాల ఎచ్ఎం రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రిపుల్ఐటిలో సీటు సాదించడం పట్ల ఎస్ఎంసి చైర్మెన్ కవిత,స్థానిక సర్పంచ్ చీకటి ప్రవీణ్,ఎంపిటీసి కదిరే జగన్,ఉపాధ్యాయులు అభినందించినట్లు తెలిపారు.

# పోరాడి తెచ్చిన్న నల్ల చట్టాలను బలహీన పరిచే కుట్ర

### -ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

మామునూర్, ఆగష్టు 22, ప్రభాతవార్త

రైతులు, రైతు సంఘ నాయకులు, అనుబంధ సంఘాలు సంవత్సరం కాలంపాటు పోరాడి తెచ్చుకున్న నల్ల చట్టాల రద్దును బలహీన పరిచే కుట్రలో భాగంగా మళ్లీ నల్ల చట్టాలను పునర్దురించాలని బీజేపి ప్రభుత్వం, మోడీ నాయకత్వన కుట్రలు జరుగుతున్నాయని ఎఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘం జిల్లా కార్యాలయంలో సుందరయ్యభవన్‌లో ముమ్మడి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన హన్మకొండ జిల్లా స్థాయి సభకు ముఖ్య అతిథిగా సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ నల్ల చట్టాలకు అనుకూలంగా మాట్లాడిన వారిని కమీషన్‌లో నియమించడం వల్ల ఎలాంటి లాభం జరుగుతుందో ఊహించవచ్చన్నారు. అందుకే ఎఐకేఎస్ ఆధ్వర్యంలో మరో పోరాటం చేయడానికి సిద్ధం అవుతుందన్నారు. సెప్టెంబర్ 5న ఢిల్లీలో రైతు సదస్సు నిర్వహిస్తోందన్నారు. మోడీ బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు లాభదాయకమైన వ్యవసాయం అందిస్తామని చెప్పి కార్పోరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కస్టానికి తగ్గ విధంగా కనీస మద్దతు ధరలు ప్రకటించిని ప్రభుత్వాలు ఎందుకన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట రుణ మాఫీ ఇంతవరకు నెరవేర్చడం లేదన్నారు. ఇప్పటికైనా రైతుల వైపు ఉండి రైతుల బతుకులను బాగుచేయాలని లేని పక్షంలో నిలదీసే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ముల్కలగూడెం సర్పంచ్ బండి పర్వతాలు మహేందర్, బొల్లం సాంబరాజు, జుర్రుసంపత్, రాజన్న, సుమన్, మోహన్‌రావు, బాబురావు, రవి, చంటి రవి తదితర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో జాతీయ గీతాలపన

పోచమ్మమైదానం, ఆగష్టు 22, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 26వ డివిజన్‌కు చెందిన



అలకేటి సతీష్ కుమార్, దుర్గేశ్వరస్వామి, ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా జాతీయగీతం ఆలాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 34వ డివిజన్ కార్పొరేటర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దిడ్డి కుమారస్వామి చిన్నారులతో కలిసి జాతీయ జెండాకు కొబ్బరికాయ కొట్టి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం డివిజన్‌లోని చిన్నారులకు, స్థానికులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్జన ద్వారా విద్యార్థుల అభివృద్ధి

### -ఎంఈఓ వెంకటేశ్వర్ రావు, ఎంఎన్ఓ మహేష్ నాయక్

### -ఫ్రీడమ్‌కప్‌ల ప్రధానం

వేలేరు, ఆగష్టు 22, ప్రభాతవార్త

విద్యార్జన ద్వారా విద్యార్థుల అభివృద్ధి తద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని మండల విద్యాశాఖ, నోడల్ అధికారులు వెంకటేవ్వర్‌రావు, మహేష్ నాయక్‌లు జడ్పీహెచ్ఎస్ వేలేరులో సోమవారం అన్నారు. భారత స్వాంతత్ర్య ద్విసప్తాహ వజ్రోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యాశాఖ ఆదేశం మేరకు మండల స్థాయి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన పాఠశాలల జట్టులకు విద్యాశాఖ మండల నోడల్ అధికారి బీ.మహేష్ నాయక్ అధ్యక్షతన ఫ్రీడం కప్‌లను ప్రధానంచేశారు. ఈ సందర్బంగా వెంకటేశ్వర్ రావు, మహేష్ నాయక్‌లు మాట్లాడుతూ ఈ క్రీడలలో పాల్గొని గెలుపొంది మొదటి రెండు స్థానాల్లో నిలిచిన పాఠశాలల జట్లతో పాటు పోయేట్రీ పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు స్థానిక జడ్పీటీసీ చాడ సరిత తల్లి పల్లా శశికళ జ్ఞాపకార్థం ఆమె 15 షీల్డ్‌లను ప్రత్యేకంగా తయారుచేసి బహుకరించారన్నారు. జాతీయాభావాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్ఎం వన్నాల శ్రీనివాస్, హెచ్ఎం డీ నవీన్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ శ్యాంసుందర్, పీఈటీలు రాజ్‌కుమార్ సుమలత, కిరణ్మయి, సీఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్, రాజ్‌కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ మహిళా సమైక్య మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త

ముల్కనూర్‌లో జాతీయ మహిళా సమైఖ్య మహాసభల పోస్టర్‌ను మహిళా




సమైక్య నాయకురాలు ఆవిష్కరించారు. సోమవారం జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి మంచాల రమ ఆధ్వర్యంలో ఆవిష్కరించగా ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ 1954లో కలకత్తా నగరంలో మహిళలు ఆర్థిక సామాజిక హక్కులు సాధించడానికి మహిళలు సమాన వేతన కొరకు మహిళలపై ప్రత్యక్ష పరీక్ష దాడులు అరికట్టడానికి టీవి సీరియల్స్‌లో మహిళలను విలన్‌గా చూపించడం కామెడీ పేరుతో మహిళలతో అసభ్య కార్యక్రమాలు కలిసి చూసే పరిస్థితి లేకుండా పోతుందని సెన్సార్ ద్వారా అరికట్టాలని మహిళా సమాఖ్య స్థాపించబడిందని పేర్కొన్నారు. జాతీయ మహిళా సమైక్య రెండవ మహాసభలు ఈ నెల 28న హన్మకొండలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గుండాల ఐశ్వర్య నల్లగోని సరిత అంబాల లక్ష్మి గజ్జల స్వరూప కండి రాజేశ్వరి వేముల లత సంజన మీనాక్షీ మంచాల ఐలమ్మ కనకమ్మ తదితరులు పాల్గొన్నారు

# యువత దేశభక్తి సమాజసేవ అలవర్చుకోవాలి

### -ప్రముఖ పర్యావరణ వేత్త ఠాగూర్ రతన్ సింగ్

వరంగల్, ఆగష్టు 22, ప్రభాతవార్త

స్వాంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా కాగడాల ర్యాలీ నిర్వహించడం సంతోషం అన్నారు. కాగడాలు ఉద్యమానికి, చీకటిని చీల్చి వెలుగును నింపే జ్ఞాన జ్యోతిగా, చైతన్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఈ ర్యాలీని నిర్వహిండచం ద్వారా ప్రతి ఒక్కరికి దేశమంటే భక్తి, సమాజానినికి సేవ చేయాలనే భావన కలుగుతుందని ప్రతి ఒక్కరు కొంత సమయమైనా సమాజ సేవకు, దేశం కోసం కేటాయించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కోడిమాల శ్రీనివాస రావు మాట్లాడుతూ యువతలో దేశభక్తి సమాజ సేవ పెంపొందించడం ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం అన్నారు. మన ఐక్యతే దేశానికి బలమని దేశాభివృద్ధి సమిష్టి కృషితోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళీదాసు, విజయరావు, సందీప్, ముక్తియార్, రియాజ్, నగేష్, సాయి, దీపక్, సదాఫ్ ఉమేరా, ప్రమోద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

ఖిలావరంగల్, ఆగష్టు 22, ప్రభాతవార్త

మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదినాన్ని పురస్కరించుకొని శివానగర్‌లో వరంగల్ జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు కొక్కుల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కరాటే ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని చిరంజీవి అభిమానుల మధ్య పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్‌చేసి అభిమానులకుస్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరాటే ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ చిరంజీవి పేరు మీద పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు మెగా అభిమానులు ప్రధాన కార్యదర్శి బిడిదే వీరన్న, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి చిరుగౌడ్, రామ్ చరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్, సాయి ధరమ్ తేజ్ ఫ్యాన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాంపల్లి రవీందర్, జిల్లా ఉపాద్యక్షులు బెజిగం రజనీ కాంత్, మిరియాల ధర్మేందర్ (చంటి), అంకతి జగదీష్, భారీ సంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### -ఫ్రీడమ్ కప్ టోర్నీలో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

వేలేరు, ఆగష్టు 22, ప్రభాతవార్త

విద్యార్థినీలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, నోడల్ ఆఫీసర్ మహేష్ నాయక్ అన్నారు. ఈ నెల 18న నిర్వహించిన మండల స్థాయి ఫ్రీడమ్ కప్ టోర్నమెంట్‌లో భాగంగా ఖో ఖో, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి, కబడ్డీ బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, 100 మీటర్ల రన్నింగ్ పోటీలో ద్వితీయ బహుమతులను కేజీబీవీ విద్యార్థుల సాధించారు. ఈ సందర్భంగా వారు



విజేతలకు బహుమతులు అందజేసి, క్రీడలల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన కేజీబీవీ విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పీఈటీ కిరణ్మయి, ఊర్మిళ, సునీత, సీఆర్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలోని తండాలకు ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్

## మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియంశ్రీహరి



**జఫర్‌గడ్, ఆగస్టు22, ప్రభాతవార్త:** తెలంగాణలోని తండాలను గుర్తించి అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. జఫర్‌గడ్ మండలంలోని అల్వార్ బండతండాలో గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే గ్రామాల అభివృద్ధి చెందాయని, ఎక్కడేలని విధంగా తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణలోని అన్నివర్గాలకు అన్నిమతాలకు సమానంగా చూస్తూ ఉన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో గిరిజనపాత్ర అమోఘమని, నేడు ఈ రాష్ట్రంలో 24గంటల కరెంటు ఉచితంగా ఇవ్వడంలేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తూ ఉందన్నారు. సంక్షేమంకు పెద్దపీట వేస్తున్నది తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌పార్టీ నాయకులు రాజేష్‌నాయక్, పీఏసీఎస్‌చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీ దేవేందర్‌నాయక్, సర్పంచ్‌లు అనిత సుధాకర్‌బాబు, రాజేశ్వరి, శ్రీనివాస్, శ్రీదేవి, పెద్దిరెడ్డి, జైపాల్‌రెడ్డి, పద్మ, అశోక్, నాయకులు కూల్ల మోహన్‌రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న నేతలు

**రఘునాథపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర వేడుకలు పదిరోజుల పాటు దేశవ్యాప్తంగా అట్టహాసంగా జరుపుకున్న వేళ చివరి రోజు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన వేడుకలకు నియోజకవర్గ మండలకేంద్రం నుంచి నేతలు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో జిల్లారైతుబంధు సభ్యుడు రాంబాబు, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గంగిడి నరసింహారెడ్డి, చీమలపాటి రవీందర్ ఉన్నారు.

# జనగామ పట్టణ పోపా ఎన్నికలు ఏకగ్రీవం



**జనగామ టౌన్, ఆగస్టు22, ప్రభాతవార్త:** జనగామ జిల్లాకేంద్రంలోని కళ్లెం రోడ్ మార్కండేయ దేవాలయం వద్ద పట్టణంలోని పోపా సభ్యులు అందరు కలిసి పోపా కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని పోపా ఎన్నికల కమిషనర్ యెలగందుల చంద్రరుషి, పోపా సలహాదారుల సంఘం చైర్మన్ సుధీరంజన్, యెలగందుల భిక్షపతి, కందుల సత్తయ్యకు అందించారు. వాటిని ఆమోదించి అధికారికంగా ప్రకటించారు. కార్యవర్గంలో పోపా గౌరవ అధ్యక్షులుగా గుమ్మడవెల్లి సత్య నారాయణ, జనగామ పట్టణపోపా అధ్యక్షులుగా దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కాముని శ్రీనివాస్, దోర్నాల అశోక్, ఏల జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా ఎక్కలదేవి సింహాద్రి, సహాయ కార్యదర్శులుగా మద్రాస్ ఎల్లయ్య, నల్ల చిన్న అంజనేయులు, జనగామ పట్టణ పోపా అధికార ప్రతినిధిగా జాయింట్ సెక్రటరీగా పిట్టల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో వేముల మల్లేశ్, మచ్చ బాలనర్సయ్య, మంగళపల్లి జనార్దన్, మంచికట్ల రాజేష్ పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**జఫర్‌గడ్, ఆగస్టు22, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్ననాయక్, జిల్లా ఉపాధ్యక్షులు తరుణ్‌నాయక్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ధర్నాచేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు శ్రీనారాయణ జూనియర్ కాలేజీపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్‌చేశారు. ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని అన్నారు. అలాగే శివ ఆత్మహత్యాయత్నానికి కారణమైన శ్రీనారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిఆండ్‌చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు దాటినా ఇప్పటికీ చాలా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకపోవం సిగ్గుచేటని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన 28వేల మంది పారిశుద్య కార్మికులను వెంటనే తిరిగి నియమించుకోవాలని వారు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అర్జున్, కమిటీ సభ్యులు అంజలి, ప్రియాంక, మంజుభాయ్, రుచిత్ర, ఆదర్శ్, స్వామినాయక్ పాల్గొన్నారు.



# నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

**పాలకుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాలకుర్తి ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని దర్దెపల్లి గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్‌తో కలిసి మొక్కలునాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ రోడ్డుకు మొక్కలు నాటాలని, పల్లెల్లో పచ్చదనంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బాధ్యతగా మొక్కలునాటి వాటిని కాపాడాలని ఆయన సూచించారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంద వీరలక్ష్మీ సోమయ్య, కార్యదర్శి లింగయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లయన్స్ 320ఎఫ్ జిల్లా క్యాబినేట్ ప్రమాణ స్వీకారోత్సవం

## సమాజసేవ చేసే లయన్స్ ఉన్నతులు - బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం




**లింగాలఘణపురం, ఆగస్టు22, ప్రభాతవార్త:** లయన్స్ అంతర్జాతీయ సేవాసంస్థ 320ఎఫ్ జిల్లా ఏడవ క్యాబినేట్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం "ప్రతిష్ఠ" పేరుతో ఆదివారం సాయంత్రం భ్రమరాంబ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అధ్యక్షతన జరిగిన ఉత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం పాల్గొన్నారు. కోయంబత్తూరు నివాసి ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆర్.మదనగోపాల్ క్యాబినేట్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేశం మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగి అవసరార్థులను అవసర సమయంలో ఆదుకునే తత్వంతో ముందుకు సాగుతున్న లయన్స్ ఉన్నతులని అన్నారు. మృగరాజు వేటాడి తాను తిన్న తరువాత ఇతర జీవాలకు వదిలివేసే తీరుగా లయన్స్ సభ్యులు కూడా తమవృత్తులు చేసుకుంటూ తమ సంపద, సమయం, ప్రతిభా పాటవాలను సమాజంకోసం వెచ్చించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులలో నైతిక విలువలు గుర్తించి పాటించే విధంగా తీర్చిదిద్దే క్రెస్ట్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు పరిచేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. సమాజ సేవలో అగ్రగామిగా పురోగమిస్తున్న లయన్ కన్నపరశురాములు పత్రికా రంగంలో కూడా పలువురి మన్ననలు అందుకున్నారని గుర్తుచేస్తూ ప్రశంసించారు. ఇన్‌స్టాలేషన్ అధికారి మదనగోపాల్ మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా లయన్స్‌క్లబ్‌లు చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ నాయకులుగా బాధ్యతలు చేపట్టే వారు ఆ పదవికి వన్నెతేకూర్చే విధంగా కృషిచేయాలి కానీ అలంకారప్రాయం చేయవద్దని హితవుపలికారు. లయన్స్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు ఇటీవల గోవాలో జరిగిన సమావేశంలో గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. కాగా, ఈరోజు ఆయన క్యాబినేట్ సభ్యులు వివిధ హోదాలలో నియమితులైన 365మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకలో యాదాద్రి ఆలయ ఆస్థాన సిద్ధాంతి సంపత్కుమార కృష్ణమాచార్య తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన లయన్ నాయకులు ప్రత్యేకించి ఆరు జిల్లాల గవర్నర్లు జూలూరి రఘు, కమల్‌కిషోర్ అగర్వాల్, సి.వెంకటనారాయణరెడ్డి, గందానిశ్రీనివాస్, తీగల మోహన్‌రావు, రిక్కల నారాయణరెడ్డి, 18మంది పైస్ జిల్లా గవర్నర్‌లు అనేకమంది పూర్వజిల్లా గవర్నర్లు పాల్గొనడం విశేషం. ఉప జిల్లా గవర్నర్లు ఎన్.వెంకటేశ్వరరావు, కుందూరు వెంకటరెడ్డి ప్రమాణస్వీకారం తరువాత అంగీకార ప్రసంగం చేశారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏరియా లీడర్ డాక్టర్‌జి.బాబూరావు, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఎం.విద్యాసాగర్‌రెడ్డి,కార్యదర్శి ఎస్.రాధాకృష్ణ, జాయింట్‌కార్యదర్శి ముచ్చారాజిరెడ్డి, కోశాధికారి నాగుల సంతోష్, మాజీ చైర్మన్‌లు జి.శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కోఆర్డినేటర్లు ఆవుల గోపాలరావు, దీపక్ భట్టాచార్జి కె.గోవిందరాజు, పూర్వజిల్లా గవర్నర్లు కాసం అంజయ్య, జి.ఆర్.లింగమూర్తి, ఎల్.విజయ్ కుమార్‌శెట్టి, పి.గోపాల్‌రెడ్డి, మహేష్‌కుమార అగర్వాల్, ఎన్ఎస్.జోహార్, బివి.రావు, పబ్బరవీంద్రనాథ్‌గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# తెరాసలో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

## పార్టీకండువా కప్పి స్వాగతించిన మంత్రి దయాకర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల, కడవెండిలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలోనే తెరాస పార్టీ అత్యంత ప్రజాదరణ పొరి సభ్యత్వం కలిగిన పార్టీ అన్నారు. ఈ పార్టీలో చేరడంపట్ల మనమంతా గర్వపడాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పునఃనిర్మాణంలో భాగస్వాములు కావడానికి యువత ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంచి భవిష్యత్తుంటుందని, తగిన గుర్తింపు దక్కుతుందని మంత్రి దయాకర్‌రావు అన్నారు. పార్టీలో చేరిన వారిలోదేవరుప్పుల కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఉప్పుల సోమయ్య, ఉప్పుల మల్లయ్య, ఉప్పుల హరిచంద్రు, బాషాపాక పరశురాములు, ఉప్పుల అంజయ్య, ఉప్పుల మధు, చీటూరు యాదగిరి, చీటూరు రాజ్‌కుమార్, బండిపెల్లి నవీన్, బండిపెల్లి ప్రదీప్, బాషిపాక శోభన్‌బాబు, జోగు ప్రవీణ్, ఉప్పుల ఎల్లయ్య ఉన్నారు. అలాగే కడవెండి గ్రామ పార్టీ కార్యదర్శి బాషిపాక కుమార్, జీడి నర్సింహ, సీపీఐకి చెందిన సులుగురి సురేష్, కాంగ్రెస్‌పార్టీకి చెందిన బాషిపాక కృష్ణ, యాదయ్య, సురేష్, వంశీ, దండెంపల్లి అయిలయ్య, మదార్, మహేష్ ఉన్నారు. కాగా, వీరంతా టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు తీగల దయాకర్, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు బస్వమల్లేశ్, మండల సీనియర్‌ నాయకులు పల్లాసుందర్‌రాంరెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమన్న, సుదర్శన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మదార్, ఎంఏసీ డైరెక్టర్ బాషిపాక భిక్షపతి, ఎంఏసీ మాజీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య, దేవరుప్పుల, కడవెండి గ్రామాల సీనియర్ నాయకులు కిష్టయ్య పెద్దిరవీందర్, పడమిటింటి కొమురయ్య, కత్తుల సుధాకర్, బాసిపాక అంజయ్య, చింత యాదగిరి, బాషిపాక అబ్బయ్య సమక్షంలో వారు చేరారు.

# కస్తూరిభాలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు



కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో స్వతంత్ర భారత వజ్రోత్స వాల ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థినీలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా నుక్కడ్ నాటక్(వీధి ప్రదర్శన)లో భాగంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను కళ్లకు కట్టినట్లుగా 25మంది విద్యార్థినీలు మహాత్మాగాంధీ, నెహ్రూ, ఝాన్సీ రాణి, భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, సుభాష్ చంద్రబోస్, లాలాలజపతి రాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, సరోజిని నాయుడు, జనరల్ డయ్యార్ మరియు ఆంగ్లేయుల వేషధారణలో విద్యార్థినీలు నాటకాన్ని ప్రదర్శించారు. దీపిక అనే విద్యార్థి ప్రిన్సిపాల్ చల్ల సునీత రచించిన మహాత్మా గాంధీ గూర్చి పాట పాడారు. అనుష్క, సాయికీర్తన, అంజలి అనే విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చిరు. 6వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యార్థులు పలు దేశభక్తి గీతాలపై నృత్యాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పంతకాని సమ్మయ్య హాజరయ్యారు. ఎంపిపి సమ్మయ్య, ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ..ఈనెల 8నుండి 22వరకు జరిగినా ద్వివసప్తాక వజ్రోత్స వాల గురించి ఉపన్యసించారు. విద్యార్థినీలందరూ ప్రశంసించారు. కార్యక్రమానికి వ్యాఖ్యతగా పిఈటి రాజేశ్వరి వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయినీలు శ్రీలత, సరిత, విజయ, నళిని, రాజేశ్వరి(పిఈటి), జ్యోత్స్న, రాజమణి, పద్మ, శోభారాణి మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.




# వినూత్న రీతిలో విఆర్ఏల నిరసన

## కాటారం కూడలిలో విఆర్ఏల మానవహారం

## సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాలు

కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న విఆర్ఏల నిరవధిక సమ్మె సోమవారంకు 29వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్దకు ర్యాలీగా వెళ్లి మానవహారంతో నిరసన చేపట్టారు. డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనగామ కరుణాకర్ రావు, దీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి ఆంగోత్ నెహ్రూనాయక్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, హమాలీ సంఘం అధ్యక్షుడు అక్కపాక లింగయ్య, ఆటో యూనియన్ నాయకులు బక్కయ్య, జిల్లాల్ల శంకర్ మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.

అనంతరం వారు మాట్లాడుతూ..విఆర్ఏలు సమ్మెలో ఉండడం మూలంగా ప్రజలకు సకాలంలో ప్రభుత్వ సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, 29రోజులుగా శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. విఆర్ఏలు దళిత, బహుజన కులాలకు చెందిన పేదలు కేవలం రూ.10,500గౌరవ వేతనం ఇచ్చి అనేక రకాలైన విధులు చేపిస్తున్నారని, వారి జీతంతో ఇప్పటి



నిత్యావసరాలకు ఏమాత్రం సరిపోదన్నారు. విఆర్ఏలు ఏమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు మాత్రమే అడుగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విఆర్ఏల డిమాండ్స్ అయినా పేస్కేలు, అర్హేలకు పదోన్నతులు, వారసులకు ఉద్యోగాల జిఒ విడుదల చేయకపోతే సబ్బండ వర్గాలు విఆర్ఏలకు న్యాయమైన పోరాటంలో భాగస్వాములు అయి ప్రభుత్వం మీద పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతులు, విద్యార్థులు, కార్మికులు, విఆర్ఏల జిల్లా కో-కన్వీనర్ రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ భక్తు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య, విఆర్ఏ రాకేష్, సంపత్, సురేష్, శ్రీనివాస్, పెద్దిరెడ్డి, వెంకటయ్య, రఘురాం, శ్రీకళ, కళ, లక్ష్మి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి సమస్యలు పరిష్కారించాలి..



కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కారించాలని వైద్యాధికారికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిని అందజేసినట్లు జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో నెలకొన్ని సమస్యలు, త్రాగునీరు సమస్య ప్రధానంగా ఉండడంతో వాటర్ క్యాన్‌ను తెప్పించి ప్రజలకు త్రాగునీటిని, ప్లేట్‌లెట్ మిషన్ సమస్యలపై స్పందించాలని అన్నారు. ప్రతి టెస్ట్‌ను డిస్‌ప్లే చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. ఆసుపత్రి సమస్యలపై అధికారులు స్పందించేలా చొరవ తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇందారపు స్వామి, దేవిడ్, అజయ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా వజ్రోత్సవ ముగింపు వేడుకలు



మల్హర్‌రావు, ఆగష్టు 22, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలను కళశాల జిల్లా నోడల్ అధికారి, కళశాల ప్రిన్సిపాల్ దేవరాజ్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈనెల 8వ తేదీ నుండి ప్రారంభమైన ద్విసప్తాహం వేడుకలు చివరి రోజు దేశభక్తి గీతాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా ముగింపు వేడుకలను నిర్వహించారు. ద్విసప్తాహంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రతి రోజు నిర్వహించిన సామూహిక గీతాలాపన, ఉపన్యాస, వ్యాసరచన, వ్యక్తిత్వ ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫ్రీడమ్ కప్స్ తదితర బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, స్వరూప, నరేష్, భరత్, రమేష్, రవి, జైపాల్, ఉమా మహేశ్వరి, కళశాల సిబ్బంది ఇమ్రాన్, రాములు, షబ్బీర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలి..



మహదేవపూర్, ఆగష్టు 22, ప్రభాతవార్త

నేటి విద్యా సంస్థల బంద్‌కు సహకరించాలిని ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఇంటర్ కళశాల ప్రిన్సిపాల్ నర్సయ్యకు ఎమ్మార్పిఎస్ నాయకులు తూటిచెర్ల దుర్గయ్య మాదిగ, అయిల్ల సమ్మయ్య మాదిగలు వినతిని అందజేశారు.

# నేటి విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

## ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్

మల్హర్‌రావు, ఆగష్టు 22, ప్రభాతవార్త

రాజస్థాన్‌లో ఉపాధ్యాయుని చేతిలో హత్యకు గురైన 9సంవత్సరాల దళిత విద్యార్థి ఇంద్ర కుమార్ మెగ్వాల్ హత్యను నిరసిస్తూ నేడు ఎమ్మార్పిఎస్ తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌కు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, విద్యాసంస్థలు బంద్‌కు సహకరించి జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. నేటి బంద్‌కు ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్, ఎంఎంఎస్ తదితర అనుబంధ సంఘాలన్ని బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ..పాఠశాలలో ఉన్న కుండలో ఉన్న నీటిని త్రాగడని ఉపాధ్యాయుడు హత్య చేయడం దారుణమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా పాలకవర్గాలు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో మంచి నీళ్ల త్రాగే స్వేచ్ఛ కూడా లేని దళిత పీడిత వర్గాలు గౌరవంగా జీవించే హక్కు కోసం ఇంకా ఉద్యమాలు చేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్ మాదిగ, శనిగరం రమేష్ మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# మల్హర్ తహశీల్దార్‌గా జివాకర్ రెడ్డి

## బదిలీపై వెళ్తున్న తాసీల్దార్‌కు ఘన సన్మానం

మల్హర్‌రావు, ఆగష్టు 22, ప్రభాతవార్త

మల్హర్‌రావు మండల నూతన తహశీల్దార్‌గా ఎల్.జివాకర్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై జిల్లాలోని చిట్యాల మండలానికి వెళ్తున్న తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్‌కు మండల విఆర్ఏలు కలిసి ఘనంగా శాలువా సత్కరించి వీడ్కోలు పలికారు.



# బిఎస్‌పి యూత్ కన్వీనర్‌గా జనగామ ప్రవీణ్

పలిమెల, ఆగష్టు 22, ప్రభాతవార్త



బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పలిమెల మండల యూత్ కన్వీనర్‌గా జనగామ ప్రవీణ్‌ని మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న సోమవారం నియమించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కోసం పని చేయాలని అన్నారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ..నమ్మకంతో పలిమెల మండల బిఎస్‌పి యూత్ కన్వీనర్‌గా నియమించిన బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్నకు నియామకానికి సహకరించిన పలిమెల మండల బిఎస్‌పి కన్వీనర్ కలుగురి వెంకట్, జనగామ రామ్మూర్తి, తోలెం శ్రీనివాస్, దుర్గం గోపి, మట్టి సత్యంతో పాటు బిఎస్‌పి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నిర్దేశిత లక్ష్యం వైపు సమిష్టిగా దృష్టి సారించాలి



**భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి శాతంను పెంచటానికి సమిష్టి కృషి అవసరమని నూతనంగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన జీఎం బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం కేటికే ఓసీపీ 02, 03 ఉపరితల గనులను పరిశీలించారు. అనంతరం జీఎం కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఏరియా స్థాయి అధికారులతో మాట్లాడారు. ఎస్‌డిఎల్ యంత్రాల పని గంటలను పెంచటానికి కృషి చేయాలని, పని గంటల విషయంలో కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. గైర్హాజర్ శాతంను తగ్గించటంతో పాటు సమస్యలు కలిగిన ప్రదేశాల్లో పనితీరును పెంచుటకు తగు సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. రక్షణతో కూడిన నిభందనలను తప్పకుండా పాటించటంతో పాటు ఉత్పత్తి పెంపు పట్ల దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, అధికారులు రామలింగం, జోతి, కవీంద్ర, సత్యనారాయణ, రమేష్‌బాబు, బచ్చ రవీందర్, బి శివకేశవరావు అన్ని విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని ప్రారంభించిన సీఐ



**భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మైల్ కేర్ డెంటల్ క్లినిక్‌ను భూపాలపల్లి సీఐ సిహెచ్ రాజిరెడ్డి, ఎస్ఐ నరేష్‌తో కలసి సోమవారం ప్రారంభించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన అన్ని హంగులతో ఏర్పాటు చేసినందుకు యాజమాన్యం డాక్టర్ నాగజ్యోతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిరుప అనిల్, గణపురం మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, కర్కపల్లి సర్పంచ్ పొట్ల నగేష్, జంగేడు పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్, పెంచాల రవీందర్, లింగయ్య, సదానందం పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



**భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త**

నిరుపేదలు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గత కొంత కాలంగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి పట్టాలు ఇస్తామని గతంలో సీఎం కేసిఆర్ ప్రకటించి, ధరఖాస్తు చేసుకున్న వారికి ఇస్తామని నేటి వరకు అమలు చేయటం లేదని అన్నారు. ఇప్పటికైనా పోడు చేసుకున్న వారందరికి పట్టాలు ఇచ్చి రైతు బందు అమలు చేయాలని వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని గుర్రంపేట ఉపసర్పంచ్, సుబ్బక్కపల్లి సర్పంచ్‌లకు తెలంగాణ ప్రభుత్వంకు తమ సమస్యలను వివరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార ్యదర్శి ఎండి ఖాజా, సమ్మయ్య, బొట్ల రాజయ్య, గాజే లక్ష్మి, సమ్మయ్య, ఆకుల సాంబయ్య, గంటమాడి సమ్మయ్య, నిలిపిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

## జీఎంను అభినందించిన ఏఐటియుసి నాయకులు

**కోల్‌బెల్ట్, ఆగస్టు22, ప్రభాతార్త**

భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్‌గా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన బళ్లారి శ్రీనివాసరావును సోమవారం సాయంత్రం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆద్వర్యంలో నాయకులు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ, ఆయా గనుల ఫిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## విఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలి

**భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త**

విఆర్ఏలకు సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు పేస్కేల్ అమలు చేయాలని జిల్లా విఆర్ఏ జేఏసి చైర్మన్ పకిడె రాజయ్య డిమాండ్ చేశారు. విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారం నాటికి 29వ రోజుకు చేరాయి. సోమవారం భూపాలపల్లి, గణపురం, రేగొండ మండలాలకు చెందిన విఆర్ఏలు నిరసన కార్యక్రమంలో భాగంగా ఆయా మండలాల వద్ద మానవహారం చేపట్టారు. పలు ఉద్యోగ, ఉపాద్యాయ, సామాజిక, రైతు కూలి సంఘాల నాయకులు మద్దతు పలికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పకిడె రాజయ్య మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా కేసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని, విఆర్ఏలకు ప్రమోషన్‌లు, 55 ఏళ్లు దాటిన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్నారు. విఆర్ఏలు గత 29 రోజులుగా సమ్మె చేసు_్తన్నప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం ఏమాత్రం స్పందించకపోవటం సరికాదన్నారు. సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 25, 26 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో విఆర్ఏ కుటుంబ సభ్యులతో సహా వచ్చి పే స్కేల్ సాధనకు శాంతియుత నిరసన కార్యక్రమంను చేపడతామని వెల్లడించారు. విఆర్ఏల సమ్మెకు మద్దతుగా ఏఐటియుసి జిల్లా నాయకులు శాంతికుమార్, కుడుదుల వెంకటేష్, సోత్కు ప్రవీణ్, రమేష్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ బందెల జితేందర , జిల్లా కార్యదర్శి తరాల రమేష్, కో కన్వీనర్‌లు లేల్ల సతీష్, బొడ్డు సతీష్, బాంపెల్లి రమేష్, ఆకుదారి మల్లేష్, మండలాల చైర్మన్‌లు మాచర్ల వేణు, చెన్నూరి సమ్మయ్య, మల్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.






## నేటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి



**భూపాలపల్లి,ఆగస్టు22, ప్రభాతవార్త**

కేజీ టు పీజీ వరకు దేశ వ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్ పిలుపు మేరకు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బంద్‌ను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి కోరారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇం ద్రకుమార్ మెగ్వాల్ మరణం కుల దురహంకారంతో జరిగిందని, అభం శుభం తెలియని తొమ్మిది సంవత్సరాల బాలుడు కుండలో నీళ్లు తాగేందుకు వెళ్లగా మరణం సంబవించిందని అన్నారు. రాజ్యాంగంలో అసమానతలు, అవమానాలు, వివక్షత లేకుండా ఉండటం కోసం పాలకులు చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయటం లేదని అన్నారు. శిశు మందిర్ నుండి అందరిని సమానంగా చూసే విధానంను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా చేపట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంకు గట్ట రాజన్న అధ్యక్షత వహించగా ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, కో ఇంచార్జీ రేణుకుంట్ల కోమురయ్య, నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, దోర్నాలసారయ్య, ఇంద్రపల్లి ప్రవీణ్, మెరుపటి అశోక్ పాల్గొన్నారు.

## వ్యాధుల కాలం అప్రమత్తంగా ఉండాలి..

### వైద్యాధికారిణీ డా.మమత... మీనాజీపేటలో వైద్య శిభిరం



**మహముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణీ డా.మమత అన్నారు. సోమవారం మహముత్తారం మండలంలోని మీనాజీపేటలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని 42మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వేడి వేడి ఆహారాన్ని భోజనం చేయాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాడైపోయిన కూలర్లు, ఇతరత్రా పరికరాలు, కొబ్బరి చిప్పలు తదితరాలు ఉండకుండా చూసుకొని దోమల నివారణకు పాటుపడి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. వైద్య శిభిరంలో వారితో పాటు హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎంలు కోమల, విజయ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించిన చాందిని

**వైరారూరల్,ఆగస్ట్22,ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపూడి యందు పదో తరగతి చదివిన విద్యార్థిని షేక్ చాందిని ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు, గ్రామ సర్పంచ్ వినోద, ఎంపిటిసి లక్ష్మీనర్సమ్మ, ఎస్ఎంసి చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ చాందినికి అభినందనలు తెలియజేశారు.

## పాఠశాలను యదావిధిగా కొనసాగించాలి

*గార్ల, ఆగష్టు22 ప్రభాతవార్త:*

మండల పరిధి ముల్కనూరు గ్రామపంచాయితీ నర్సింహులగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను యదావిధిగా కొనసాగించి గిరిజన విద్యార్థులకు విద్యనందించాలని ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ జిల్లా విద్యాశాఖాధికారిని వినతి పత్రంలో కోరారు. మూసివేసి ప్రాథమిక పాఠశాలను యదావిధిగా కొనసాగించాలని సోమవారం గ్రామస్తులతో కలిసి కాంప్లెక్స్ హెచ్ఎం ఆర్.వెంకట్రావ్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో పాఠశాలకు సరిపడ పిల్లలు లేరని మూసివేయడం సరికాదని, గ్రామంలో ఎక్కువ మంది గిరిజనులు నివసిస్తున్నారని, ఉన్న పిల్లలు ఎటువంటి ప్రవేటు పాఠశాలలకు వెళ్తున్న దాకలాలు లేవని, ఉన్న ఒక్క పాఠశాలను మూసివేయాలని చూస్తే రెక్కాడితేనే డొక్కాడుతున్న గిరిజనలు ఆర్థిక పరిస్థితి అంతాంత మాత్రమేనని తమ పిల్లలను ప్రవేటు పాఠశాలలకు పంపించే స్థాయిలో లేరని, గ్రామంలోని గిరిజనుల పరిస్థితిని ఆలకించాలని కోరారు. పాఠశాల లేకపోతే భవిష్యత్ పిల్లలకు విద్య మరింత దూరంగా, భారంగా మారుతుందని విధ్యాశాఖ సమాలోచనలు చేసి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలను యదివిధిగా కొనసాగించి గిరిజన విద్యార్థులకు విద్యనందించాలని వినతిలో కోరినట్లు ఆయన పెర్కోన్నారు. గ్రామస్తులు వెంకటేశ్వర్లు, సుగుణ, జ్యోతి, సుభద్ర, ఆశ, రవి, రత్తమ్మ, వెంకటేష్, మోహన్, రాఘవేంద్రరావు, తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.



## మహాసభలను జయప్రదం చేయాలని బైక్‌ర్యాలి

*గార్ల, ఆగష్టు22 ప్రభాతవార్త:*

ఈనెల24, 25తేదిలలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సిపిఐ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతు సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో మండల నాయకులు సోమవారం మండల కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన పురవీధుల గుండా నిర్వహించిన బైక్‌ర్యాలీ స్థానిక నెహ్రూసెంటర్ చేరుకొని ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు భారతకమ్యూనిస్టు పార్టి ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలో భారిప్రదర్శన ర్యాలీ నిర్వహించనున్నట్లు, ఈమహసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు నారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాంబశివరావు, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, లతో పాటు ముఖ్య నాయకులు పాల్గొనున్నారని తెలిపారు. భారిసంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ధరావత్ వీరన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు మాగం లోకేష్, పల్లాకోటి, ఎల్లంకి లాలు, రాంబాబు, నరేష్, క్రాంతి, పచ్చిపాల నాగయ్య, తదితరులున్నారు.



## గార్లలో కాకతీయ ప్యాసింజర్‌ను నిలుపుదల చేయాలి

*గార్ల, ఆగష్టు22 ప్రభాతవార్త:*

పునరుద్దరించిన కాకతీయ ప్యాసింజర్ ఎగువ, దిగువ రైలును గార్ల రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎగువ, దిగువ కాకతీయ పాసింజర్ రైలును నిలుపుదల సౌకర్యం కల్పించాలని మండల కమిటి ఆద్వర్యంలో సోమవారం స్థానిక రైల్వేస్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సిపిఎం పార్టి ఆద్వర్యంలో చేపట్టిన ఆందోళన, ఎంపికి, రైల్వేఅధికారులకు చేపట్టిన వినతి కార్యక్రమాల ఫలితంగా ఎగువలైన్ కాకతీయ ప్యాసింజర్ రైలును మాత్రమే నిలుపుదల చేయడం జరిగిందని, కాని గార్ల నుండి నిత్యం సికింద్రాబాద్, కొత్తగూడెం, కారెపల్లి, తదితర పట్టణాలకు ప్రయాణికులు, వ్యాపారస్తులు ప్రయాణించడం జరుగుతుందని రెండువైపుల ప్యాసింజర్ రైలు నిలుపుదల లేకపోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని, ప్రయాణికుల ఇబ్బందులను ఆలకించి ఎగువ, దిగువ కాఆకతీయ ప్యాసింజర్ రైలును నిలుదల సౌకర్యం కల్పించాలని లేని యెడలా దశలవారిగా ఆందోళనలను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు భూక్య హరినాయక్, మండల నాయకులు రేకంశ్రీను, అలవాల రామకృష్ణ, మైసా ఐలేష్, అశోక్, కుమార్, ఆటోడ్రైవర్లు, ప్రయాణికులు, తదితరులున్నారు.






## కమలాపురంలో బిల్ట్‌పై వెలసిన వాల్ పోస్టర్లు

### వాల్ పోస్టర్లపై కార్మికుల్లో చర్చ

### నక్సలైట్లను ప్రశ్నిస్తూ పోస్టర్‌లు

*మంగపేట ఆగష్టు22, ప్రభాతవార్త*

మంగపేట మండలం కమలాపురంలో చాలా రోజులుగా ప్రజలను, కార్మికులను ఆంధోళనకు గురి చేస్తున్న సమస్య బిల్ట్ మూత పడటం. అయితే చాలా రోజుల తర్వాత ఈపాపం ఎవరిది అని గ్రామంలో ప్రధాన రహదారి వెంట ఆదివారం రాత్రి షాపుల గోడలకు పోస్టర్‌లు అంటించారు. అసలు ఈపోస్టర్‌లు ఎవరు అంటించారు అన్నది ప్రశ్నార్థకం.

ఉదయం గ్రామంలో ప్రజలు నిద్ర లేచే సరికి గోడలకు పోస్టర్‌లు వెలసినాయి. అయితే దాంట్లో బిల్ట్ మూత పడటంతో ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయి, ఎంత మంది కార్మికుల ప్రాణాలు కోల్పోయారు. ఆగిన గుండెలు ఎన్ని, అరణ్య రోదనలు ఎన్ని, ఆగిన చదువులతో ఆంధకారమైన విద్యార్థుల భవిష్యత్‌లు ఎన్ని, ప్రజా పోరాటం ముసుగులో బిల్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వద్ద నుండి బలవంతపు వసూళ్ళు చేసి బిల్ట్ డీజీఎం రామక్రిష్ణను చంపి బిల్ట్ మూతపడటానికి కారకులైన మావోయిస్టు పార్టీ నాయకులారా మీకారణంగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా, బిల్ట్‌పై ఆధారపడిజీవించే సుమారు 25వందల కుటుంబాలు ఉపాధి కోల్పోయి జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్నారు ఇది కనిపించడం లేదా ప్రజా పోరాటం ముసుగులో ప్రజలను బలి పశువులను చేస్తున్న మీరు ఇకనైనా మారండి అని పోస్టర్లు నక్సలైట్లకు వ్యతిరేకంగా వేశారు. దీనిపై గ్రామంలో చర్చ మొదలైంది. ఈపోస్టర్లు ఎవరు వేశారు అన్నది దీనిలో చెప్పలేదు.




## స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపులో భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ, ముగ్గులపోటీలు

### -ప్రతి భారతీయుడు మహనీయుల త్యాగాలు మరవద్దు

### -వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్, ప్రజాప్రతినిధులు

*పోచమ్మమైదానం, ఆగష్టు 22, ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర పోరాటంలో పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకొనే విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 15 రోజుల పాటు చేపట్టిన స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవాల ముగింపులో భాగంగా వరంగల్ తూర్పుఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో ముగ్గులపోటీలను నిర్వహించడం జరిగింది. అనంతరం పోచమ్మమైదాన్ జంక్షన్‌లో దాదాపు 2 కిలోమీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీలో ఆర్పిలు, మహిళా సంఘాలు, విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీ,ఆశ వర్కర్లు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనగా పోచమ్మమైదానం సెంటర్ నాలుగు దిక్కులా అంతా త్రివర్ణమ యమయ్యింది. ఈ సందర్భంగా ఉద్యమనేత, తూర్పు అభివృద్ధి ప్రధాన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన మహనీయులను వారి త్యాగాలను స్మరించుకోవడం మన అదృష్టమని ఇదే పోరాట స్ఫూర్తితో తెలంగాణ పోరాటం సాగిందని సాధించుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ కలలు కన్న సుపరిపాలను సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అందేలా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మైనార్టీ రెసిడెన్సియల్ గర్ల్స్ 2 పాఠశాల ప్రిన్సిపల్ పేర్ని మాధవి ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతయగా వ్యవహరించి ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలను ఎంపిక చేసి విజేతలకు, ప్రథమ, ద్వితీయ, తృతీయ కన్సలేషన్ బహుమతులు ఎమ్మెల్యే నరేందర్ చేతుల మీదుగా అందించి వారిని అభినందించారు. అనంతరం గత కొన్ని రోజులుగా అహర్నిశలు శ్రమించి అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఈ స్వాంతత్ర్య వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసిన కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మెప్మా,ఆర్పీలు, మహిళా సంఘాలు, విద్యార్తినీ విద్యార్థులకు పాఠశాల యజమాన్యాలకు, నాయ కులకు కార్యకర్తలకు, పేరుపేరునా ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్,ఏసీపీ కలకోట గిరికుమార్, డివిజన్ల కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, సురేష్ కుమార్ జోషి, గందె కల్పన నవీన్, ఆకుతోట






రామ తేజస్విని శిరీష్, కావటి కవిత రాజుయాదవ్, పల్లం పద్మ రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, పోశాల పద్మ స్వామి గౌడ్ బాలిన సురేష్, వస్కుల బాబు, ఎండీ పుర్ఖాన్, బస్వరాజు కుమారస్వామి, బస్వరాజు శిరీష శ్రీమాన్, పోలీసు అధికారులు, మెప్మా పీడీ రేణుక, సీఓలు రమేష్, ప్రవీణ్ ఆర్పీలు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు, ముఖ్య నాయకులు, తదితరులు ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్‌శాఖ పనితీరు బేష్

## ఎస్పీ శరత్‌చంద్ర ఫవార్

**మహబూబాబాద్,ఆగష్టు 22,ప్రభాతవార్త**

నైపుణ్యాలతో సేవలందంచడంలో పోలీస్‌శాఖ పనితీరు బాగుందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర ఫవార్ అన్నారు.సోమవారం జిల్లాలో వివిద కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు రివార్డు మేళా కార్యక్రమంలో కెపిఐ రివార్డులను ఎస్పీ చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో నైపుణ్యాలు, ప్రతిభ చూపి బాగ పనిచేసిన సిబ్బందికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. పెట్రోకార్, భ్లూ కోట్సు, కోర్టు డ్యూటీ, కమ్యునిటీ పోలీసింగ్, సెక్షన్ ఇంచార్జు,రిసెప్షన్,పిటిషన్ మేనెజ్‌మెంట్, ఇనె వ్స్టిగేషన్, స్టేషన్ నిర్వాహాణ,డయల్ 100 ఇలా అన్ని విభాగాల్లో సిబ్బంది చేసిన సేవలను గుర్తించి రివార్డులను అందచేస్తున్నట్లు



తెలిపారు. పోలీసుల పనితీరు ఎప్పటికప్పుడు ఉన్నత సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యోగేష్ గౌతమ్,డిఎస్పీ సదయ్య,డిసిఅర్బీ ఇన్సుపెక్టర్ సతీష్,సిఐలు సతీష్,శ్రీనివాస్‌లతోపాటు పలువురు ఎస్‌ఐలు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



**నర్సింహులపేట,ఆగష్టు 22,ప్రభాతవార్త**

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లవిశెట్టి ప్రసాద్ అన్నారు.సోమవారం సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సైకిల్ యాత్రకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం విద్యాసమస్యలను పరిష్కరిస్తామని చెప్పి,పాఠశాలలు తెరుచుకుని నెలలు కావస్తున్న నేటికి సమస్యలను పరిష్కరించక పోవడం దారుణం అని,ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్,మధు,వీరబాబు,జ్యోతి,సురేష్ పాల్గొన్నారు.

# బిల్లులు లేకుండా ఎరువులు విక్రయిస్తే చర్యలు

**నర్సింహులపేట,ఆగష్టు 22,ప్రభాతవార్త**

ఎరువులు,పురుగుల మందుల వి క్రయదారులు రైతులకు విక్రయించేం ముందు తప్పని సరిగ్గా బిల్లులు ఇవా ్వలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఎరువులు,పరుగు మందుల షాపుల నిర్వహాకులు విదిగా రైతులు తమతమ ఎరువుల దుఖానాలలో కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పని సరి ఇవ్వాలన్నారు.అనుమతులు లేని పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక,కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

# వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ

**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో ఫౌండేషన్ వరంగల్ ఇన్చార్జి పింగళి వెంకట్ రామ్ నరసింహ రెడ్డి, చిటికల అర్చన ఆధ్వర్యంలో నర్సంపేటలోని రామాలయం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరియు స్థానిక అంగన్వాడీ కేంద్రంలోని పూర్వ ప్రాథమిక విద్యార్థులకు నోట్ బుక్స్‌లు పంపిణీ చేశారు. వసుధ ఫౌండేషన్ వారు చేసే సేవా కార్యక్రమాలలో భాగంగా సోమవారం నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 150 నోట్ బుక్‌లు,అంగన్వాడీ లోని పూర్వ ప్రాథమిక విద్యార్థులకు 30 నోట్ బుక్‌లు ప్రధానోపాధ్యాయులు వర్ధిల్లి సతీష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు సతీష్ కుమార్, స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించి ఇలాంటి సేవా కార్యక్రమం తీసుకున్నందుకు వసుధ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానొపాధ్యాయులు వర్ధిల్లి సతీష్ కుమార్, ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ నల్ల భారతి, ఆయా సనీత, తాటిపర్తి అనిత, సమ్మక్క, తల్లులు శిరీష, దివ్య, శారద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పోలీసులకు సేవా అవార్డులు

**పెద్దవంగర,ఆగష్టు 22,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పెట్రోకార్,బ్లూకొట్స్,కోర్టు డ్యూటి,కమ్యూనిటీ పోలీసింగ్,సెక్షన్ ఇంచార్జ్,రిసెప్షన్,పిటిషన్ మెనేజ్మెంట్,ఇన్విస్టిగేషన్,స్టేషన్ నిర్వహణ,డయల్ 100 ఇలా అన్ని సేవలను గుర్తించి ఎస్‌హెచ్‌ఒ వర్టికల్‌కు,ఎస్సై రియాజ్ పాషా,బ్లూకోట్ వర్టికల్‌కు కానిస్టేబుల్ సుధాకర్‌గౌడ్,రెపెప్షన్‌కు అనితకు,లావణ్య.సంతోష్‌లకు స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా సోమవారం ఎస్పి కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర చేతులమిదుగా ఉత్తమ సేవ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎస్సై రియాజ్‌పాషా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అంకితభావంతో పని చేసినప్పుడు గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ అవార్డులు పోందడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.అవార్డు పోందడం పట్ల పెద్దవంగర మండల పోలీస్ సిబ్బంది,మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

# పాలకుర్తి లయన్స్‌క్లబ్ భవనానికి రూ.50వేలు అందించిన వెంకటనారాయణ




**లింగాలఘణపురం, ఆగస్టు22, ప్రభాతవార్త:**
పాలకుర్తిలో నిర్మించిన లయన్స్‌క్లబ్ భవనం అసంపూర్తిగా ఉండడంతో భవన నిర్మాణానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ రూ.50వేలు అందచేశారు. ఆదివారం జనగామలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ప్రతిష్ఠ కార్యక్రమంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు కన్నాపరశురాములు, ముచ్చరాజిరెడ్డి, ఎన్.వెంకటేశ్వర్‌రావు, దోర్నాల వెంకటేశ్వర్లు, ఎ.రాఘవరావు, రాపాక విజయ్, వేణుగోపాల్, శీలచంద్రశేకర్, చిదురాల మహేందర్, పల్లెపాటి జైపాల్‌రావు, వీ.యాకాంతరావు, అబ్బాస్‌అలీ, సారంగపాణి, శ్రీనివాస్, యాకన్న తదితరుల పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రధం చేయండి



**నెల్లికుదురు, ఆగష్టు 22,ప్రభాతవార్త**

ఈ నెల 24,25 తేదిల్లో మహా-బాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఐ 2వ మహాసభలను జయప్రధం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వరిపెల్లి వెంకన్న పిలుపునిచ్చారు.సోమవారం ఈ మేరకు జయప్రధం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించి,విరాలాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల కార్యదర్శి చిర్ర వెంకన్న,సహాయ కార్యదర్శులు తూటి వెంకట్‌రెడ్డి,బైస స్వామి,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలి



**నెల్లికుదురు, ఆగష్టు 22,ప్రభాతవార్త**

తమ న్యాయమైన హక్కులకోసం చేపట్టిన విఅర్‌ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిడిపి జిల్లా నాయకులు కడారి ఐలయ్య డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె కొనసాగుతుండగా విఅర్‌ఏలకు సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసిఅర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా విఅర్‌ఏలకు పేస్కేల్ ఇవ్వాలని,అర్హులైన విఅర్‌ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని,55సంవత్సరాలు నిండిన విఅర్‌ఏల వారసులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విదంగా విధుల్లో మరణించిన విఅర్‌ఏ వారసులకు కారుణ్య నియమకాల ద్వార ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.సమె ్మ కార్యక్రమంలో పలువురు విఅర్‌ఏలు పాల్గొన్నారు.

# సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్‌లో ఘనంగా వజ్రోత్సవాల ముగింపు సంబరాలు




**రఘునాథపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలకేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్‌లో గత ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ సంబరాల్లో విద్యార్థిని విద్యార్థులు సంతోషంగా పాల్గొనగా సోమవారం నాటికి ముగుస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్కూల్ హెడ్మాస్టర్ సుజాత అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్, జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ పాల్గొని స్కూల్ యాజమాన్యం నిర్వహించిన ఆటల పోటీలు, డ్రాయింగ్, వ్యాసరచన, రంగవల్లులు, డ్యాన్సు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వజ్రోత్సవాల్లో అందరుభాగస్వాములు కావడం సంతోషంగా ఉందని, స్వాతంత్ర్యంకోసం నాడు ఎందరో మహనీయులు తమ ప్రాణాలు అర్పించి మనకు స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, దేశంకోసం వారి త్యాగం అందరికి ఆదర్శప్రాయం అన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి భాగా చదువుకుని అటు తల్లిదండ్రులకు ఇటు చదువుకునే పాఠశాలకు మంచిపేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సురేఖ, టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హమాలీల సంక్షేమానికి సమగ్రచట్టం తేవాలి

**తొర్రూరు, ఆగస్టు 22, (ప్రభాతవార్త)**

హమాలీ కార్మికుల సంక్షేమం కోసం కే ంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టాలు చేయాలని ఇఫ్టు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేసారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటు వారికి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 4న జరగనున్న హమాలీ ఫెడరేషన్ మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా సోమవారం తొర్రూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అనేక రకాల వస్తువులను ఎగుమతి, దిగుమతులు చేస్తున్న హమాలీ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటుకై ఉద్యమించాలన్నారు. హమాలీ కార్మికుల మహాసభలకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు తొర్రూరు ఏరియా కమిటి ఉపాధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య, మిల్లు డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు రాము మ్రర్తి, రవీందర్‌రెడ్డి, శివ, రమేష్, రాకేష్ పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన సర్పంచ్ మల్లెల రణధీర్

**కొత్తగూడ ఆగస్టు 22 (ప్రభాతవార్త)**

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రైతు బాధవత్ మంగ్య కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.వీరికి నేనున్నానంటూ స్థానిక సర్పంచ్‌మల్లెల రణధీర్ ముందుకువచ్చి పరిమళిస్తున్న మానవత్వాన్ని చాటారు.ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు,ఇంటి పై కప్పు వేసుకోవడానికి పాలిథిన్ కవర్ అందజేశారు.అనంతరం స్థానిక సర్పంచ్ మల్లెల రణధీర్ మాట్లాడుతూ మంగ్య కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ అంటే గ్రామ అభివృద్ధిలో ఆపద ఉందంటే నీనున్నానంటూ మంచి మనసున్న మనిషిగా ముందుండి గ్రామప్రజలను కంటికిరెప్పలా చూసుకుంటాడని పొగిడారు.ఈ కార్యక్రమంలో బోడ ఈర్య,బానోతు వీరన్న,రాము,బాలు, రవీందర్,సుమన్ ,శంకర్,మాజీ సర్పంచ్ గుమ్మడి సమ్మయ్య,కొట్టె విజయ్ పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ ఉన్నత అధికారుల చేతుల మీదుగా రివార్డుఅందుకున్న ఎస్సైనగేష్

**కొత్తగూడ ఆగస్టు 22 (ప్రభాతవార్త)**

కొత్తగూడ స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సిహెచ్ నగేష్ నైపుణ్యతతో కలిగిన ప్రజలకు సేవలు అందించడంతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నత అధికారులు ఐపీఎస్ శరత్‌చంద్రపవార్ చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మరిన్ని సేవలు చేయడానికి ముందుండి నిర్వహిస్తానని,ఆయన చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నందుకు ఎంతో కృతజ్ఞుడనని అన్నారు.




## వీఆర్ఏల సమ్మెపై సీఎం స్పందించకపోవడం విడ్డూరము

**సంగెం, ఆగస్టు 22, (ప్రభాతవార్త)**

వీఆర్ఏల సమ్మెపై సీఎం, స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని సంగెం మండల వీఆర్ఎల సంఘం జాక్ చైర్మన్, ఆకుల ప్రవీణ్ కుమార్, విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు 29 రోజుల నుంచి చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని గాంధీ, అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం చేపట్టి వీఆర్ఏలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీన్ కుమార్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె నెల రోజులు కావస్తున్న ప్రతి రోజు వార్త పత్రికల్లో వస్తున్న వార్తలతో ముఖ్య మంత్రి స్పందించికపోవడం హాస్యాస్పదంగా ఉందని, వీఆర్ఎ పై చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు ఇచ్చే కారుణ్య జీవితాలతో, అడవికి కాసిన వెన్నెలలా మా కుటుంబ బ్రతుకులు అలాగ, గడుస్తున్నాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలనుంచి తప్పుకుంటారేమోనని వీఆర్ఏలు భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తపర్చారు. వీఆర్ఏల కుటుంబ జీవన స్థితి గతులను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చి తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం,జిల్లా కన్వీనర్ జి. నరేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీజుల సత్యదేవ్, మండల వైస్ చైర్మన్, ఎం. వెంకట్రాజ్యం, కన్వీనర్ లక్క సుధాకర్, కొత్తపల్లి శ్రీదేవి, వీఆర్ఏలు లింగమ్మ రాధమ్మ, హంస ఇస్తారీ, స్వామి, శ్రీలత, రజిత, లింగము యాకయ్య వేణు నర్సయ్య వివిధ గ్రామాల వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూర్‌లో పెద్దమ్మ గుడి దర్వాజ స్థాపన

**భీమదేవరపల్లి, ఆగస్టు 22, (ప్రభాతవార్త)**

మేజర్ గ్రామ పంచాయితీ ముల్కనూర్‌లో ముదిరాజ్‌కులస్తులు పెద్దమ్మ గుడి దర్వాజ ప్రతిష్టాపన చేశారు. సోమవారం పెద్దమ్మ గుడి వేద పండితుల మంత్రాలతో దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమంలో అధ్యక్షులు దొంతరవేణి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సుమారు రూ. 60 లక్షల వ్యయంతో పెద్దమ్మ గుడి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అలుగు సంపత్ కార్యదర్శి ఇట్టవేణి నాగరాజు కార్యవర్గ సభ్యులైన కూన పెద్ద కనకయ్య కూన చిన్న కనకయ్య దొంతర వేణి పోశయ్య,నుంచు రాంబాబు మార్పాక మొగిలి మిట్టపల్లి రవి ముదిరాజ్ కులస్థులు వివిధ సంఘాల పెద్ద మనుషులు మహిళలు యువకులు పాల్గొన్నారు.






## ట్రిపుల్ ఐటికి గిరిజన బిడ్డలు

**గూడూరు, ఆగస్టు 22, (ప్రభాతవార్త)**

మండలంలోని రెండు ఉన్నత పాఠశాలల్లో ఎస్ఎస్‌సిలో అత్యధిక మార్కులు సాధించిన గిరిజన బిడ్డలు ఇద్దరికి బాసర ట్రిపుల్ ఐటిలో ప్రవేశం లభించింది. ట్రిపుల్ ఐటికి రా ష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రభుత్వం సోమవారం ప్రకటించిన విశయం తెలిసిందే. ఇందులో గూడూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఇద్దరు విద్యార్థులు కూడా ఉన్నారు. గూడూరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన గుగులోతు ఐశ్వర్య, మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలకు చెందిన దారావత్ నర్సింహులు బాసర ట్రిపుల్‌ఐటికి ఎంపికయ్యారు. వీరిద్దరు గత విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సిలో 9.8 జీపిఏ సాధించారు. కాగా తమ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో చోటు దొరకడం పట్ల హెచ్ఎంలు స్వరూప, భిక్షపతిలు హర్షం వ్యక్తం చేసారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను మండలానికి చెందిన పలువురు అభినందించారు.

## 26న మండల సర్వసభ్య సమావేశం

**కొత్తగూడ ఆగస్టు 22 (ప్రభాతవార్త)**

ఈ నెల 26న అనగా శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశమును కొత్తగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించుటకు నిర్ణయించినైనదని ఎంపీడీఓ భారతి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లా మరియు మండల ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యే దనసరి అనసూయ హాజరుకానున్నట్లు అందుకు మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరై గ్రామ సమస్యలపై నివేధికలు ఇవ్వాలని కోరారు.ఈ సర్వసభ్య సమావేశానికి హాజరు కానివారి పేర్లను నమోదు చేసి ఉన్నత పై అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు.

## ఎల్కతుర్తిలో ఆర్ ఓ అండ్ యువి కూల్‌డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

### -సహకార బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్

**ఎల్కతుర్తి, ఆగస్టు 22, (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలో ఉన్న ది విశాల సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో విశాల కూల్ ఆర్ఓ అండ్ యువి డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను దాదాపు రూ. 27లక్షలతో ఐదువేల సామర్థ్యం గల వాటర్ ప్లాంట్‌ను కూలింగ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు బ్యాంక్ చైర్మన్ రవిందర్ గౌడ్ తెలిపారు.ఈ నెల 24న ప్రారంభోత్స వానికి స్థానిక ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్, కొండూరు రవీందర్ రావు ఎన్ఏప్పీ టీ ఎస్‌సీబీసీఎస్ ఏబీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ అలాగే హన్మకొండ బీజేపి చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ హాజరవుతున్నట్లు కేడీసీసీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## వజ్రోత్సవ వేడుకల ముగింపు సభకు వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభించిన అడిషనల్‌కలెక్టర్

**వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 22, (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 8నుంచి ఆగస్టు 22 వరకు గత 15 రోజుల నుంచి నిర్వహిస్తునటువంటి 75వస్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తునటువంటి వజ్రోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, ప్రభుత్వంలో ఉన్న ముఖ్యులంతా హాజరయ్యే ఈ కార్యక్రమం హైదరాబాద్‌లో ఎల్బీస్టేడియంలో ముగింపు సమావేశం జరుగుతున్న నేపథ్యంలో హరిత హోటల్ నుంచి నాలుగు ఆర్టీసి బస్సులలో ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు హైదరాబాద్‌కి బయల్దేరారు. ఈ ఆర్టీసి బస్సులను అదనపు కలెక్టర్లు హరిసింగ్, శ్రీ వత్స జెండా ఊపి ప్రారంభించారు.

# ముగిసిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలు

**- వేడుకల బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన జడ్పీచైర్మన్, అదనపు కలెక్టర్**




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో ఏర్పాటు చేసినందున సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జిల్లానుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు తీసుకవెళ్లే బస్సులను జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈనెల 8నుంచి 22వరకు స్వతంత్ర భారత వజ్రోత్స వాల ద్వినసప్తాహ ఉత్సవాలు విజయవం తమయ్యాయి. 15రోజులపాటు నిర్విరామంగా జరిగిన ఈ కార్యక్రమాలు జిల్లాలో పండుగ వాతావరణం తలపించింది. 25వేలమంది విద్యార్థులు గాంధీజీ సినిమాను తిలకించి స్వాతంత్ర పోరాట పటిమను సాధించిన ఘనకీర్తిని అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రా ్యలను తెలుసుకోగలిగారు. ప్రతి ఇంటిపై జెండా ఎగిరి జాతీయ సమైక్యతను ప్రతీ ఒక్కరు హృదయంలో నాటింపచేసింది. సంస్కృతి సాంప్రదాయాలు విభిన్నరూపంలో ఉన్నప్పటికీ సమైక్యత అనేది ఒక్కటేనని జాతీయ భావం నింపింది. కుమతాలకు అతీతంగా సమాజంలోని ప్రతీ ఒక్కరిని కలుపుతూ ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించింది. స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది అసువులు బాసి ప్రాణత్యాగం చేసి త్యాగధనులుగా మిగిలిపోయారు. వారందరిని పేరుపేరునా గుర్తుచేసేందుకు చక్కని అవకాశం స్వాతంత్ర భారత వజ్రోత్సవాల కార్యక్రమం కల్పించింది. నేను నాది అనే తత్వాన్ని రూపుమాపుతూ మనది అనే సాంప్రదాయాన్ని చాటిచెప్పింది. కులమతాలు వేరైనా ఐకమత్యంతో అందరూ ఒకటేనని భావన నెలకొల్పింది. ఈ కార్యక్రమాల విజయవంతంలో భాగంగా ముగింపు ఉత్సవాలను హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసినందున ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి తరలించారు. కార్యక్రమంలో జడ్పీసీఈవో విజయలక్ష్మీ, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన జీఎం శ్రీనివాసరావు

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్‌గా బళ్లారి శ్రీనివాసరావు సోమ వారం పదవి బాధ్యతలు చేపటా ్రరు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంకు చెందిన పలు విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. అనంతరం శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు సమిష్టి కృషి చేయాలని, అలాగే ఉత్పత్తి-ఉత్పాదకత పాటు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి ఆశించిన మేరకు జరగ లేదని, రానున్న రోజులలో ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియో గించుకొని అధికోత్పత్తి సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్**

ములుగు టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త




ప్రజావాణితో ప్రజా సమస్యలు పరిష్కారమని జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్, డీఆర్వో రమాదేవి పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు. 30 దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మన్, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## వజ్రోత్సవాలకు తరలిన అధికారులు, ప్రజాప్రతినిధులు

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో జరిగే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించు కొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర జండా ఊపగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్‌లో హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.

## నిర్దేశిత లక్ష్యం వైపు సమిష్టిగా దృష్టి సారించాలి



భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి శాతంను పెంచటానికి సమిష్టి కృషి అవసరమని నూతనంగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన జీఎం బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం కేటికే ఓసీపీ 02, 03 ఉపరితల గనులను పరిశీలించారు. అనంతరం జీఎం కార్యాలయంలో జరిగిన సమీక్ష సమా వేశంలో ఏరియా స్థాయి అధికారులతో మాట్లా డారు. ఎస్‌డిఎల్ యంత్రాల పని గంటలను పెంచ టానికి కృషి చేయాలని, పని గంటల విషయంలో కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. గైర్హాజర్ శాతంను తగ్గించటంతో పాటు సమస్యలు కలిగిన ప్రదేశాల్లో పనితీరును పెంచుటకు తగు సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. రక్షణతో కూడిన నిభందనలను తప్పకుండా పాటించటంతో పాటు ఉత్పత్తి పెంపు పట్ల దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, అధికారులు రామలింగం, జోతి, కవీంధ్ర, సత్యనారాయణ, రమేష్‌బాబు, బచ్చ రవీందర్, బి శివకేశవరావు అన్ని విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# గిరి దర్బార్‌లో వినతుల వెల్లువ

**సత్వర పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**



ఏటూర్‌నాగారం, ఆగస్టు 22, ప్రభాతవార్త : స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ కార్యక్రమాని నిర్వహించగా, గిరిజనులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పీఒ అంకిత్ (ఐఏఎస్) స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఏటూర్‌నాగారం మండలంలోని అల్లంవారి ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వీరాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉందని నూతన భవన నిర్మాణం చేపట్టి విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని కోరుతూ చల్పాక ఎంపీటీసీ కోట నర్సింహులు పీఒకు వినతిపత్రం అందజేశారు. నూగూరు వెంకటాపూర్ మండలంలోని సీతారాంపురం గ్రామానికి మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించాలని కోరుతూ ఎక్స్ జెడ్పీటీసీ వంకా రాములు పీఒను కోరారు. ఐటీడీఏ ద్వారా సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ బర్ల గూడెం సర్పంచ్ నర్సింహమూర్తి పీఒను కోరారు. మేడారం. మేడారం క్యాంపు కార్యాలయం అటెండర్ గోగు మంగయ్య తన భార్య కిడ్నీ ఆపరేషన్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 70 ఇప్పించాలని విన్నవించుకోవడం జరిగింది. బుట్టాయిగూడెం గ్రామం నుంచి సర్వాయి గ్రామానికి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సర్వాయి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి గ్రామానికి చెందిన వరద బాధితులు తమ అకౌంట్ నెంబర్లను అధికారులు తప్పుగా నమోదు చేయడం వల్ల నష్ట పరిహారం అందలేదని, ఈ సారి సరైన అకౌంట్ నెంబర్లు నమోదు చేసి నష్టపరిహారం ఇప్పించాలని పీఒను కోరారు. మండలంలోని రాంపూర్ అగ్రహారంలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని, అలాగే రాంపూర్ అగ్రహారం నుంచి చింతలపాడు వరకు రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మడె సమ్మయ్య, గ్రామస్తులు పీఒకు వినతిపత్రం అందజేశారు. చల్పాక గ్రామ రైతులు మిర్చి పంటలకు గ్రిప్ ఇరిగేషన్ మరియు పేపర్‌ను 100శాతం సబ్సిడీపై ఇప్పించాలని రైతులు పీఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డీడీ పై. పోచం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హేమలత, పీహెచ్ఓ రమణ, ఎస్ఓ రాజ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలవాలి

భూపాలపల్లి, ఆగస్టు22, ప్రభాతవార్త



జిల్లా పోలీసులు బాధితులకు అండగా నిలవాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ జే సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన 16 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారంకు పోలీస్ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఫిర్యాదుల విషయంలో ప్రతి అంశంను క్షుణ్ణంగా పరిశీలన చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.

## విద్యార్థినీలకు ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సూరిపల్లి గ్రామానికి చెందిన సామాజిక వేత్త, దాత పల్లెపోతుల లక్ష్మీనర్సయ్య తనవంతు సహకారం అందించారు. ఈ ఏడాది పదో తరగతి వార్షిక పరీక్షల్లో పాఠశాలకు చెందిన రెడ్డబోయిన శ్రావణి, మేకల శ్రావణిలో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇలాంటి పేద విద్యార్థులకు తమవంతు ప్రోత్సాహాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో దాత స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో దాత ఇద్దరి విద్యార్థినీలకు ఆర్థిక సహాయంతో పాటు ఇతర సామాగ్రిని అందించారు. ఎలాంటి స్వార్థం లేకుండా పేద విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడం పట్ల దాతను పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్‌తో పాటు ఉపాధ్యాయులు సంతోషించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీ రావు, ఉదయ్‌కుమార్, మాధవి, సుందర్, ఎస్ఎంసి చైర్మన్ కాసాని రవి తదితరులు ఉన్నారు.